

# కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం పట్ల నిరసనలు

వివరాలు లోపలి పేజీల్లో...

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 02, ఫిబ్రవరి 2026 16 పేజీలు




2 లో..

# రాష్ట్ర కాంగ్రెస్ నేత చేతుల్లో.. మానుకోట రాజకీయం

-మున్సిపల్ ఎన్నికల్లో ఎవరి దారి వారిదే..!
-వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న ఆయా పార్టీలు
-చైర్మన్ పీఠంపై కన్నేసిన బిఆర్ఎస్
-అంతర్మథనంలో కాంగ్రెస్ శ్రేణులు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వంలో కీలకంగా ఉన్న రాష్ట్రస్థాయి నాయకుని చుట్టూ మానుకోట మున్సిపాలిటి రాజకీయం జోరుగా సాగుతుంది. సదరు కీలకనేత చెప్పిందే వేదం. మానుకోట మున్సిపాలిటిలో ఎవరికి సీటు ఇవ్వాలో తెల్చేదే ఆ కీలకనేత మాత్రమే. అందుకు నిదర్శనం గతంలో టిడిపి, బిఆర్ఎస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతకు ఏకంగా చైర్మన్ పీఠం కట్టబెట్టబోతున్నారనేది విశ్వసనీయ సమాచారం. ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడే మహబూబాబాద్ నియోజకవర్గం గుర్తుకు వచ్చే సదరు వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎలా ఇస్తారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిరుత్సాహంగా ఉన్నట్లు తెలుస్తుంది. గత పదేండ్లు ప్రతిపక్షంలో ఉండి పార్టీ కష్టకాలంలో అండగా ఉంటూ పార్టీ బలోపెతానికి ఎంతోగానో కృషిచేసిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ మొండిచేయి చూపుతుందని స్వంతపార్టీ నాయకులే బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు.

**-ఎవరి దారి వారిదే:**

గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రం మొత్తం సిపిఐతో జతకట్టిన కాంగ్రెస్ పార్టీ భారీ విజయం నమోదు చేసుకోవడంలో సిపిఐ పార్టీ కీలకంగా వ్యవహరించిందనడంలో సందేహం లేదు. అంతటి నమ్మకంగా ఉన్న సిపిఐ పార్టీని కాదని సీట్ల పంపకాల్లో పొత్తు కుదురకపోవడంతో ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా బరిలో నిలిచేందుకు వ్యూహాలు రచిస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు. సీట్లు సర్దుబాటు కాకపోవడంతో సిపిఐ పార్టీ ఒంటరిగా పోటిలో ఉంటుందని నాయకులు బహటంగానే చెబుతున్నారు. సిపిఎం పార్టీతో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ బరిలో నిలుస్తుంది. ఆదివారం సిపిఐ పార్టీ నాయకులతో రాష్ట్ర మంత్రి చర్చలు జరుపగా పొత్తుపై ఇంకా చర్చిస్తున్నట్లు సమాచారం.

ఇది ఇలా ఉండగా ప్రస్తుతం రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ మానుకోట మున్సిపల్ ఎన్నికల్లో హుషారుగా కనిపిస్తుంది. ఏకంగా మానుకోట చైర్మన్ పీఠం కైవసం చేసుకునే దిశగా పావులు



2 లో..

# అస్తిత్వం కోసం పోరాటమే నా జీవితం

మంత్రి సీతక్క
కుట్రలకు భయపడను..
జాతర విజయమే సమాధానమన్న మంత్రి సీతక్క

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త నేను పదవుల కోసం రాజకీయాల్లోకి వచ్చిన నాయకురాలిని కాదు.. అస్తిత్వం కోసం పరితపించే ఆదివాసి బిడ్డను" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. తనువెల్లా ఆదివాసి అస్తిత్వం, నిలువెల్లా ఆత్మగౌరవం, వనదేవతల పట్ల అపార భక్తి తన జీవితానికి మూలమని ఆమె తెలిపారు.మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర దిగ్విజయాన్ని జీర్ణించుకోలేక కొందరు చేస్తున్న కుట్రలకు భయపడే రకం తాను కాదని, ప్రజల పక్షానే నిలబడి పంతం నెగ్గించుకునే తత్వం తనదని మంత్రి పేర్కొన్నారు.

జాతర ముందు కాదు.. తర్వాత కూడా అదే బాధ్యతగా జాతరను విజయవంతంగా నిర్వహించినట్టే, జాతర అనంతర పనులను కూడా పూర్తి స్థాయిలో చేపట్టామని మంత్రి తెలిపారు. ఐదువేలకు పైగా పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి మేడారం మొత్తం పరిశుభ్రత కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. రేయింబవళ్లు శ్రమించిన పోలీస్ సిబ్బందిని అభినందిస్తూ, ఈ దఫా రోడ్డు ప్రమాదాలు జరగకుండా పూర్తిగా నివారించగలిగామని వెల్లడించారు.



16 లో..

# బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

-తెలంగాణ పై వివక్ష చూపుతున్న కేంద్రం
-తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, బీసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త
తెలంగాణ పై కేంద్ర బడ్జెట్ లో మరోసారి మొండి చేయి చూపిందని, తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం చేసిందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నర్సంపేట

## రాష్ట్ర కాంగ్రెస్ కీలకనేత చేతుల్లో మానుకోట రాజకీయం

(మొదటి పేజీ తరువాయి..)

కదుపుతుందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే తన వారసత్వాన్ని కూతురు రూపంలో తీసుకొచ్చే చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని మున్సిపాలిటిలో అన్ని వార్డుల్లో సొంతంగా పోటీ చేయడమే కాకుండా తన రాజకీయ చతురతను ప్రదర్శిస్తుండడంతో పట్టణ ప్రజలు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని మానుకోట ప్రజలు చర్చించుకుంటున్నారు. గత ఎన్నికల్లో రెండు దఫాలుగా తండ్రి గెలుపు కోసం ఆహార్నిశలు ప్రచారం చేసిన అనుభవంతో పాటు తండ్రి రాజకీయ వారసత్వం కలిసొచ్చే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు.

**-అంతర్మథనంలో కాంగ్రెస్:**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా మానుకోట కాంగ్రెస్ నాయకుల్లో మాత్రం మున్సిపల్ ఎన్నికల వేళ నిరుత్సాహం కనిపిస్తుందని, తాము ప్రతిపక్షంలో ఉన్నామా అనే సందేహాన్ని సైతం వారు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే జరుగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి గడ్డుకాలం ఎదరుకానుందని విశ్లేషకులు చెబుతున్నారు. పార్టీ సీనియర్ నాయకులను పక్కన పెట్టి ఒంటెద్దు పోకడ నిర్ణయాలతో జిల్లా కాంగ్రెస్‌లో అయోమయం నెలకొందని తద్వారా ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని మేధావులు హెచ్చరిస్తున్నారు.

## అస్తిత్వం కోసం పోరాటమే నా జీవితం

(మొదటి పేజీ తరువాయి..)



వీఐపీ తాకిడే ట్రాఫిక్ సమస్యకు కారణం ఈసారి ట్రాఫిక్ సమస్యకు ప్రధాన కారణం వీఐపీ తాకిడేనని మంత్రి స్పష్టం చేశారు. కొందరు వీఐపీలు 30 నుంచి 40 వాహనాలతో తరలివచ్చారని, దాంతో ఆర్టీసీ బస్సులు కూడా ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయని తెలిపారు. అయితే ఘట్టమ్మ దేవాలయం వద్ద ఎలాంటి ట్రాఫిక్ జామ్ లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని, ఘట్టమ్మ దర్శనం అనంతరం సమ్మక్కకు రావడం ఆనవాయితీ కావడంతో అక్కడ కూడా సజావుగా నిర్వహించగలిగామని చెప్పారు. భక్తుల సంయమనం విజయానికి కారణమని మంత్రి అన్నారు.

## పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

బందోబస్తు విధుల్లో ఉన్న ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ విధులకు ఆటంకం కలిగించి, గాయపరిచిన పలువురుపై ఆదివారం ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించినట్టు ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ ను సిట్ అధికారులు విచారించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థన మేరకు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ర్యాలీ లో 100 మందికి మించకూడదని, దిష్టి బొమ్మల దగ్ధం చేయడం, ట్రాఫిక్ కు అంతరాయం, రోడ్ పై ధర్నాలు చేయడం వంటి చర్యలు చేయకూడదనే షరతులతో ఖమ్మం టౌన్ ఏసీపీ కార్యాలయం నుండి అనుమతి ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 11.20 గంటల సమయంలో పరిమితికి మించి 200 లకు పైగా బైక్ లతో ర్యాలీ నిర్వహిస్తూ దాదాపు 300 మందితో ఇల్లందు క్రాస్ రోడ్ పై అడ్డంగా బైటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకం గా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసే చర్యను నిలువరించేందుకు ప్రయత్నించిన పోలీసులపై పెట్రోల్ చల్లుతూ... భయభ్రాంతులకు గురిచేస్తూ ఉద్దేశపూర్వకంగా ఇన్స్పెక్టర్ కరుణాకర్ విధులకు ఆటంకం కలిగించి, గాయపరిచడంతో అతని చేయి విరిగిందని, స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స అందించామన్నారు. బందోబస్త్ విధులు నిర్వహిస్తున్న ఖమ్మం టూ టౌన్ ఎస్సై ఉఫాతుల్ రఫీ ఇచ్చిన ఫిర్యాదు మేరకుపగడాల నాగరాజు, అతని అనుచరులు పొయిల పొంగు ఉపేందర్, పొయిలపొంగు వెంకట్ ను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు,

# పేట పేదలకు శాశ్వత భవనాలు

**గాదెరాజు ఎస్టేట్‌లో 4వేల కుటుంబాలకు నిలువనీడ**

**మున్సిపాలిటీ నివాస అవసరాలకు వినూత్న ప్రణాళిక**

**ప్రతిష్ఠాత్మక ఇంటిగ్రెటెడ్ పాఠశాల**

**పట్టణంలో పబ్లిక్ టాయిలెట్స్**

**క్రీడాభివృద్ధికి ఇండోర్ స్టేడియం**

**అత్యంత వేగంగా పట్టణ సుందరీకరణ**

**అర్హులైనవారందరికీ ప్రభుత్వ పథకాలు**

**మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట**

**రహదారి విస్తరణకు అదనపు నిధులు**

**రాష్ట్రంలోనే అశ్వారావుపేటకు అత్యంత ప్రాధాన్యత**

**ప్రభాతవార్తతో ఎంఎల్ఏ "ఆది"**



**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

కొత్తగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాలిటీని రాష్ట్రంలోనే అభివృద్ధిలో శిఖరాగ్రాన నిలబెట్టేందుకు ఎన్ని ఆటంకాలు ఎదురైనా చిత్తశుద్ధితో ఈ సంకల్పాన్ని పూర్తిచేస్తామని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె.ఆదినారాయణ ప్రకటించారు. ఆదివారం స్థానిక కాసాని పద్మశేఖర్ గార్డెన్స్‌లో తనను కలిసిన ప్రభాతవార్తతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడుతూ.,ప్రజాహితానికి సంబంధించి అనేక ఆసక్తికర ప్రగతి సమాచారాన్ని వెల్లడించారు. ముఖ్యంగా ఈ మున్సిపాలిటీ పరిధిలోని అనేక వార్డుల్లో.., నివసించడానికి కనీస సౌకర్యం లేకుండా.,చిన్న చిన్న గదుల్లో రెండు మూడు కుటుంబాలు సయితం సర్దుకు జీవిస్తూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నాయని.,తాజా ఎన్నికల సందర్భంగా తాను వీధుల్లో తిరుగుతున్నప్పుడు ఈ హృదయవిదారక సన్నివేశాలు తన కంట పడటంతో మనస్తాపం చెందానని నొచ్చుకున్నారు. ఈకారణంగానే తాను రాజకీయ ప్రముఖులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రరావు తదితరులతో సుదీర్ఘంగా చర్చించి ఒక ప్రణాళికని సిద్ధం చేశామన్నారు. గాదెరాజు ఎస్టేట్స్‌లో ఓ 2 ఎకరాల ప్రదేశంలో బహుళ అంతస్థుల భవనాల (మల్టీస్టోర్డ్ బిల్డింగ్స్) నిర్మాణానికి శ్రీకారంచుట్టబోతున్నట్లు ఆయన తెలిపారు. జి ప్లస్ త్రీ పద్ధతిలో ఒకే చోట 4వేల కుటుంబాలకు పక్కా నివాస భవనాలు దీనిద్వారా అందించవచ్చునన్నారు. గడచిన మూడు దశాబ్దాల కాలాలకు పైగా కడు పేదల కుటుంబాల సంతానోత్పత్తి పెరిగిపోతున్నా ఆ నిష్పత్తిలో వారు తలదాచుకోడానికి చిన్నపాటి ఇల్లుకూడా ప్రభుత్వ పరంగా ఇవ్వని బాధాకర పరిస్థితులను మరచిపోరాదన్నారు. వంశాభివృద్ధికి తగ్గట్లుగా వారికి సంబంధించిన ఈ కనీస మౌలిక సదుపాయాలు అందించనప్పుడు అసలు పేదవాడికి ఎలాంటి న్యాయం చేసినట్లు కాదని ఆదినారాయణ బాధపడ్డారు. ఓపక్కన యజ్ఞం లా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జోరుగా సాగుతున్నప్పటికీ.,వీటి మంజూరులోని నిబంధనలకు చేరుకోకుండా మిగిలిపోయిన పేదల కోసం ఈ మల్టీస్టోర్డ్ బిల్డింగ్స్ ప్లాన్ చాలా సహకరిస్తుందన్నారు.

### పక్కా సర్వేతోనే పథకం అమలు

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేదల నివాస అవసరాలను తీర్చే ఈ పథకం అమలులో ఏవిధమైన లోటుపాట్లు లేకుండా ముందుగానే అన్నిరకాల జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని ఎంఎల్ఏ వివరించారు. వార్డుల వారీగా అర్హులైన వారి జాబితాని శాస్త్రీయ పద్ధతిలో పక్కా సర్వేద్వారా సమీకరించి.,ఆ తర్వాత మాత్రమే లబ్ధిదారుల జాబితాని ప్రకటించడం జరుగుతుందని, ఇందులో ఏ ఒక్క పేద కుటుంబానికీ అన్యాయం జరుగకుండా చూసుకునే బాధ్యత తనదేనని ఆది భరోసా ఇచ్చారు. ఇంతటి మహత్తరాశయంతో ఇంత పెద్ద ప్రాజెక్ట్‌ని డిజైన్ చేసి.,తర్వాతి దశలో మంజూరు వంటి ప్రక్రియ కోసం చిత్త శ్రమిస్తామని.,వీలైనంత త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఆతృతతో ఉన్నామని కూడా ఆయన తెలిపారు. పట్టణ పరిధిలో నూరుశాతం సిసి రహదారులు పూర్తయ్యాయన్నారు.

### పట్టణ సుందరీకరణకు మరిన్ని నిధులు

అశ్వారావుపేట పట్టణాన్ని అన్నిరకాలుగా ఆధునీకరించేందుకు శాయశక్తులా శ్రమిస్తున్నామని, నిజానికి ఇటు భద్రాచలం రోడ్ లేదా అటువైపు ఖమ్మం రాజమండ్రి ప్రధాన మార్గంలో డివైడర్ సెంట్రల్ లైటింగ్ పనులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వ చివరి రోజుల్లోనే పాలనాపర మంజూరు తెచ్చినప్పటికీ, టెక్నికల్ శాంక్షన్ లేకపోవడంతో తాను అధికారంలోకి వచ్చాక ఈ సమస్య నుంచి తాను బయటపడటానికి ఇబ్బంది పడ్డానని ఆయన వివరించారు. నామమాత్ర మంజూరు తెచ్చినంతమాత్రాన ప్రయోజనం లేకపోవడంతో నానా తంటాలు పడి ప్రభుత్వంనుంచి ఆర్థిక వనరులు సమకూర్చుకున్నామన్నారు. అంతే కాదు హడావిడిగా మొక్కుబడి మంజూరీలు తేవడంతో ప్రయోజనం లేకపోయిందని, ఈ ఎస్టిమేషన్లలో విద్యుత్ లైన్ల మార్పిడికి అసలు ఫైనాన్షియల్ ప్రొవిజనే పెట్టలేదన్నారు. మరి రహదారికి అడ్డంగా ఉండే విద్యుత్ లైన్లను షిఫ్ట్ చేయకుండా., విస్తరణ ఎలా చేయాలి అని ప్రశ్నించారు. దీంతో అనేక విధాల కష్టపడి ప్రభుత్వంతో పోరాడి ఇలాంటి అవసరాలకు కోట్ల నిధులు అదనంగా తెచ్చుకుని పనులు పూర్తి చేస్తున్నామని చెప్పారు. డివైడర్ నుంచి డ్రెయిన్ దాకా కూడా బిటి ని వేసేందుకు, అలానే రింగ్‌రోడ్ సెంటర్‌లో 60 అడుగుల వెడల్పుతో అభివృద్ధి చేస్తున్నామని, గడచిన ఏడాదికి పైగా పట్టణ పరిధిలో ఈ అభివృద్ధి పనులు నిర్విఘ్నంగా సాగుతున్నాయని, ఈ సందర్భంగా ఎదురయ్యే అనేక సమస్యలకు స్థానిక వ్యాపారులంతా పెద్దమనసుతో సహకరిస్తున్నందుకు వారికి తాను శతధా రుణపడి ఉంటానని ధన్యవాదాలర్పించారు. మరికొద్దిరోజుల్లోనే సెంట్రల్ లైటింగ్ రోడ్ విస్తరణ పనులు పూర్తిచేసి ప్రజలకు అందిస్తామని ప్రకటించారు.

### మౌలిక సదుపాయాల కల్పనకు అదనపు నిధులు

అశ్వారావుపేట మున్సిపల్ కార్యాలయ భవనాన్ని అత్యంత అధునాతన సౌకర్యాలతో నిర్మిస్తున్నామని ఎంఎల్ఏ జారె తెలిపారు. పాత ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో జాతీయ రహదారిమీద అతి త్వరలో ఇది నిలబడుతుందని.,చూపరులకు కడు రమ్యంగా ఉంటుందన్నారు. అలానే పట్టణ పౌరులకు వీలుగా కూరగాయల, పళ్ళ మార్కెట్ సముదాయాన్ని పూర్వపు ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంగణంలోనే ఓ వైపు మాసం దుకాణాలు మరో వైపు కూరగాయల అమ్మకాలు ఉండేలా ఓ పద్ధతి ప్రకారం సమస్త పచారీలు కూడా ఇక్కడే ఒకేచోట లభ్యమయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంఎల్ఏ తెలిపారు. దొంతికుంట బ్యూటిఫికేషన్ ఆపై మైంటెనెన్స్ విషయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఇది సరిగ్గా లేకపోతే నిత్యం ఈ పార్కుకు వెళ్ళి సేదదీరే వారికి తీవ్ర అసౌకర్యంగా ఉంటుందన్నారు. ఇదేవిధంగా ప్రతీ నెలలో మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతర అన్వేషణ, పర్యవేక్షణ, సమీక్ష లు ఉంటాయని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి రాష్ట్రంలోనే అశ్వారావుపేట మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఆదినారాయణ ప్రకటించారు. తనకు సహకరిస్తున్న ప్రజలందరికీ ఆయన ధన్యవాదాలర్పించారు. ఈ సమావేశంలో పార్టీ శ్రేణులు తాడేపల్లి రవి, జేష్ఠ సత్యనారాయణ చౌదరి, తమనంపూడి విజయ్‌కుమార్‌రెడ్డి, కానూరి మోహనరావు, జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపుకోసమే కేసీఆర్ విచారణ

**రఘునాథపల్లి, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త) :**
ఉద్యమనేత, మాజీ సీఎం కేసీఆర్‌పై కక్ష సాధింపు కోసమే అక్రమ సిట్ కేసు విచారణ జరుపుతున్నారని మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్, స్టేషన్ ఘన్ నియోజక వర్గం ఇంచార్జీ మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్ అన్నారు.



రఘునాథపల్లి మండలకేంద్రంలో ఆదివారం కేసీఆర్‌పై అక్రమంగా సిట్ కేసుల విచారణకు వ్యతిరేకంగా అజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద నిరసన కార్యక్రమం చేపట్టి మండలకేంద్రంలోని రోడ్డుపై బైఠాయించి సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో కొంత సేపు వాహనాలకు అంతరాయం వాటిల్లింది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనను విరమింపజేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రథసారథి కేసీఆర్‌కు మరక అంటించేదుకే విచారణ జరుపుతున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ రాక్షస పాలన చేస్తుందని ప్రజలు అన్ని ఈ విషయాలను గమనిస్తున్నారని త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పుతారన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయమార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముసినట్ల విజయ్, నాయకులు గూడ కిరణ్ కుమార్, బొంగు అయిలయ్య, కొర్ర రాజేందర్, ముక్క పరశురాములు, దుబ్బాక హరీష్ గౌడ్, రఘు, కుమార్ ముప్పిడి సాంబ, బీఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం దిష్టిబొమ్మ దగ్ధం..

### - గ్రామ గ్రామాన బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

**బచ్చన్నపేట, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త) :**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు పంపడాన్ని నిరసిస్తూ బచ్చన్నపేట మండలవ్యాప్తంగా పలు గ్రామాల్లోనూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం ఊరురా సర్పంచులు గ్రామశాఖ అధ్యక్షుల



సమక్షంలో నిరసనలు, సీఎం దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాలు చేపట్టారు. ఆదివారం మండలకేంద్రంలోని చౌరస్తాలోను పలు గ్రామాల్లోను సిట్ నోటీసులు నిరసిస్తూ చేపట్టిన కార్యక్రమంలో బచ్చన్నపేట, కొన్నే, నక్కవాణి గూడెం, సాల్వాపూర్, బండనాగారం, దబ్బగుంటపల్లి, ఆలింపూర్, లింగంపల్లి,పోచ్చన్నపేట, పలుగ్రామాల్లోనూ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు కార్యకర్తలు ప్లేకార్డ్స్‌తో నిరసనలు, ఆందోళనలు వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## శ్రీ శివ సీతారామాంజనేయ దేవాలయ నిర్మాణంకు అస్గర్‌అలీ విరాళం

**బచ్చన్నపేట, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త) :**
బచ్చన్నపేట మండలం రామచంద్రపురం గ్రామ శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయ పునః నిర్మాణ కార్యక్రమంలో



భాగంగా కుడికాల రవి వారి గురువు హైదరాబాద్ వాస్తువ్యులు క్యాజోహార్ తండ్రి అస్గర్ అలీ రామచంద్రాపురం గ్రామ శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయానికి రూ.51వేలు విరాళంగా అందించారు. కార్యక్రమంలో బక్కెర సిద్దయ్య, నాచగోని సిద్దేశ్వర్, సుంకే కనకయ్య, ఆముదాల ఇంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి, ఒగ్గు వెంకటయ్య, పైస నాగరాజు, కె. రాము తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

**తరిగొప్పుల, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త) :**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు పంపడాన్ని నిరసిస్తూ తరిగొప్పుల మండలవ్యాప్తంగా పలు గ్రామాల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం గ్రామ గ్రామాన సర్పంచులు గ్రామశాఖ అధ్యక్షుల సమక్షంలో నిరసనలు, సీఎం దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాలు చేపట్టారు. ఆదివారం మండలకేంద్రంలోని చౌరస్తాల్లోను పలు గ్రామాల్లోను సిట్ నోటీసును నిరసిస్తూ చేపట్టిన కార్యక్రమంలో తరిగొప్పుల, అంకుశాపూర్, బొత్తల పర్రె, మాన్సింగ్ తండా, భోజ్యా తండా, సోలిపురం తదితర గ్రామాల్లో నూ నాయకులు కార్యకర్తలు ప్లే కార్డ్స్ చేబూని నిరసన, ఆందోళనలు వ్యక్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా పోలీసులు నిరసన కారులను శాంతింపజేశారు.



## అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**బచ్చన్నపేట, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త) :**
బచ్చన్నపేట మండలంలోని కట్కూరు ఉన్నత పాఠశాలలో 2001-02 వదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఎస్‌వీ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బ్యాచ్ పూర్వ విద్యార్థులు ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డ సుమారు 50మంది పూర్వ విద్యార్థులు దాదాపు 24ఏళ్ల తర్వాత చదివిన పాఠశాలలోనే కలుసుకుని చిన్ననాటి బాల్యస్మృతులు గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ ఆలింగనాలు..పలకరింపులతో సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. ఆనాటి గురువులు సరస్వతి, రాములు, బాల నరసయ్య, బాల్‌రెడ్డి, నరసయ్య లకు పాదపూజ చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు పూర్వవిద్యార్థు లు ఇజ్జగిరి రాజు, మానేపల్లి సుధీర్, జింగిలి సాయిబాబా, ప్రవీణ్, పద్మ, అనిల్ చంద్ర, సందీప్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.






## .చెరువులో దూకి మహిళ ఆత్మహత్య

**కొత్తగూడ, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త**
చెరువులోకి దూకి మండల వెంకటమ్మ (35) అనే మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గోవిందపురం గ్రామ శివారులో జరిగింది. కొత్తగూడ ఎస్సై రాజ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా వున్నాయి.కురవి గ్రామానికి చెందిన మండల రవి, వెంకటమ్మ దంపతులు బిక్షాటన చేస్తూ జీవనం గడుపుతుంటారాని, వీరికినలుగురు పిల్లలు పెద్ద కూతురు వివాహం కూడా చేసినారు. 20 రోజుల క్రితం పొగుళ్లపల్లి ఊరి అవతల గుడిసె వేసుకొని ఇద్దరు పిల్లలతో కలిసి భిక్షాటన చేస్తున్నారు. ఆదివారం ఉదయం ఆర్థిక ఇబ్బందుల గురించి భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు తలెత్తగాభర్త బిక్షాటనకు వెళ్లిన సమయం చూసి వెంకటమ్మ గోవిందాపురం ఊరి దగ్గరలో ఉన్న కోమట్లకుంట చెరువులో క్షణికావేశంలో దూకి ఆత్మహత్య చేసుకున్నదన్నారు.మృతురాలి తమ్ముడు బాదే ఉప్పలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## గంజాయి నిందితుల అరెస్ట్ 4.5 కిలోల ఎండు గంజాయి స్వాధీనం..

### డి.ఎస్.పి కృష్ణ కిషోర్

**తొర్రూరు ఫిబ్రవరి 01 (ప్రభాతవార్త)**
అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న నిందితులను పట్టుకున్న సంఘటన తొర్రూరు పట్టణంలో చోటుచేసుకుంది ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో డి.ఎస్.పి కృష్ణ కిషోర్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం తొర్రూర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పరిధిలో మున్సిపాలిటీ ఎన్నికల కోడ్ ఉండడం వలన ఎస్సై2 శివరామకృష్ణ తమ సిబ్బందితో ఉదయం పెట్రోలింగ్ చేస్తుండగా హైదరాబాద్ బస్సు ప్లాట్ ఫామ్ నెంబర్ 2 దగ్గర ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుండగా వారిని గమనించి అదుపులోకి తీసుకొని విచారణ చేయగా విశాఖపట్నం నుండి హైదరాబాదుకు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు వెల్లడించారు నిందితులు గంధం యాకయ్య, ఇతనితోపాటు అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి (జువైవల్) కూడా ఈ అక్రమ రవాణాలో భాగస్వామిగా ఉన్నారు వీరు హైదరాబాదులో నివసిస్తూ గంజాయి కి బానిసలై విశాఖపట్నంలో గంజాయి సులభంగా లభిస్తుందని తెలుసుకొని అక్కడ కొనుగోలు చేసి కొంత స్వయంగా వినియోగిస్తూ ఇతరులకు విక్రయించడం వారికి అలవాటు ఇదే క్రమంలో రైల్వే మార్గంలో తనిఖీలు ఎక్కువగా ఉంటాయని భావించి బస్సు మార్గాన్ని ఎంచుకున్నారు నమ్మదగిన సమాచారం మేరకు విశాఖపట్నం నుండి విజయవాడ ఖమ్మం మీదుగా తొర్రూరు నుండి హైదరాబాదుకు తరలిస్తున్న సందర్భంగా నిందితులను పట్టుకొని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కి తరలించడం జరిగిందని తెలిపారు వారి వద్ద నుండి 4.5 కిలోల గంజాయి సుమారు రూపాయలు 2,27 లక్షలు విలువ గలది స్వాధీనం చేసుకున్నట్లు అలాగే రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు

## తేలు కుట్టిన యువకుడు మృతి

### జాతర మిగిల్చిన విశాదం

**గూడూరు, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)**
సమ్మక్క, సారాలమ్మ జాతర ఓ కుటుంబంలో విశాదం మిగిల్చింది. మండలంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన వట్టెవాగు జాతరకు వచ్చిన యువకుడు తేలుకాటుకు గురై చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. మహబూబాబాద్ మండలం రెడ్యాల గ్రామానికి చెందిన కిన్నెర సంజీవ కుటుంబం జనవరి 29న వట్టెవాగు జాతరకు తరలివచ్చి తల్లుల దర్శనం చేసుకున్నారు. ఆ తర్వాత అడవిలో ఒక చోట వంట చేసుకునేందుకు వారు ఎంచుకున్న చోట స్థలం శుభ్రం చేస్తుండగా సంజీవ కుమారుడు కిన్నెర క్రిష్‌కుమార్ (19)ను తేలు కుట్టింది. దీంతో



అస్వస్థతకు గురైన క్రిష్‌కుమార్‌ను గూడూరు సిహెచ్‌సికి తరలించి చికిత్స చేయించిన అనంతరం ఇంటికి వెళ్లారని, ఆ తర్వాత శనివారం సాయంత్రం ఇంటి వద్ద వాంతులు చేసుకోగా క్రిష్‌కుమార్‌ను మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా అదేరోజు అర్ధరాత్రి సమయంలో అతను మృతి చెందాడని ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.




## బోర్ల గూడెంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

మహాముత్తారం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులకు గురి చేస్తూ సీట్ విచారణకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మహాముత్తారం మండలం బోర్లగూడెంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బోర్ల గూడెం చౌరస్తాలో ఆదివారం దహనం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు, ప్రజలపై చేస్తున్న అరాచకాలపై నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామి, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు జాటోత్ జయపాల్ నాయక్, వజనపల్లి సర్పంచ్ జాగరి మహేష్, నిమ్మగూడెం సర్పంచ్ జాడి రాజేష్, స్తంభంపల్లి(పిపి) సర్పంచ్ జాడీ కీర్తన శ్రీనివాస్, జాటోత్ రూప నాయక్, బొబ్బిలి వెంకటయ్య, ఠాకూర్ శ్రీ హర్ష, వాసంపల్లి మహేష్, వావిళ్ళ చంద్రయ్య ఇనుముల మల్లేష్, వావిళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారిని పోలీసులు అరెస్ట్ చేసి మహముత్తారం పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## పలిమెల మండలంలో బీఆర్ఎస్ కార్యకర్తల ముందస్తు అరెస్టులు

పలిమెల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

పలిమెల మండలంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు . బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)పై సిట్ అధికారులు అక్రమంగా నోటీసులు జారీ చేస్తున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించేందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తు చర్యలుగా ఈ అరెస్టులు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్పందిస్తూ.. కేసీఆర్‌పై అక్రమ నోటీసులు ఇవ్వడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ దమనకాండకు భయపడేది లేదని, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణచివేయడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కును ప్రభుత్వం హరించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ముందస్తు అరెస్టులు ప్రజాస్వామ్య స్వేచ్ఛలను కాలరాస్తున్నాయన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అక్రమ అరెస్టులకు భయపడకుండా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. ముందస్తు అరెస్ట్ కాబడినవారిలో మండల యూత్ అధ్యక్షులు లంగారి రవీందర్, మేకల రాజక్క, పాగె కిష్టయ్య, మడె సత్యనారాయణ, కార్యకర్తలు ఉన్నారు.



# అక్రమ అరెస్టులతో ప్రతిపక్ష గొంతు నొక్కుతున్న మంత్రి శ్రీధర్ బాబు

### కాటారంలో బిఆర్ఎస్ నాయకుల ధ్వజం

కాటారం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

సిట్ విచారణ పేరుతో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను పిలవడాన్ని వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆదివారం శాంతియుత నిరసన నిర్వహించారు. ఈ నిరసనలో భాగంగా కాటారం మండల కేంద్రంలో ఉదయం 5 గంటల నుంచి అక్రమంగా అరెస్టు చేసిన పోలీసుల చర్యలపై బిఆర్ఎస్ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కుట్రలకు భయపడే పరిస్థితి లేదు...బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ నిరసనలో మాట్లాడిన స్థానిక నాయకులు మున్సిపల్ ఎలక్షన్ ల ముందు ఫోన్ టాపింగ్ కేసు పేరుతో కెసిఆర్‌ను విచారణకు పిలవడం కాంగ్రెస్ పార్టీ భయానికి నిదర్శనమని విమర్శించారు. "కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భయపడే పరిస్థితిలో లేరన్నారు. అధినేత కెసిఆర్ ఒక



వ్యక్తి కాదు, ఒక శక్తిఅని, ఉద్యమ సమయంలో వేల కేసులు, అరెస్టులు చూసిన ఉక్కు గుండె కెసిఆర్ గారిది" అని, రాజకీయ వికృతి క్రీడలు ఆడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హితవు పలికారు. "రాబోయే ఎలక్షన్లలో ప్రజలు కాంగ్రెస్‌కు సరైన బుద్ధి చెబుతారన్నారు. మున్సిపల్ ఎలక్షన్లలో సీట్లు రావడం కష్టంగా ఉండి ఇలాంటి పనికిమాలిన చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. రేపు ప్రతి ఎలక్షన్లలో గులాబీ జెండా ఎగరడమే ఖాయం" అని హెచ్చరించారు. అక్రమ అరెస్టులో భాగంగా కాటారం పోలీసులు అరెస్టు చేసిన వారిలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, ఉపసర్పంచ్ కొండ గొర్ల బాణేష్, కొండగొర్ల వెంకటస్వామి, ప్రతాపగిరి సర్పంచ్ ఊర వెంకటేశ్వరరావు, గాలి సడవలి, గంట సమ్మయ్య, షేక్ మున్వర్, మాణెం రాజబాబు, ఆయిలి రాజబాబు, మేడిగడ్డ దుర్గారావు, బాసాని రవి, చీమల వంశీ, గాజుల విక్రం, కొండపర్తి రమేష్ (రవి), జాగరి ఓరల్, జాగిరి మహేష్, పోత సంతోష్, కొండ తిరుపతి, రామిల్ల రాజు, మాదాసు మొండయ్య, వంగల రాజేంద్ర చారి, అజ్మీరా దేవా, గంట శ్రావణ్, దేవేందర్, శంకర్, బండం రాజు తదితరులు ఉన్నారు. మంథని నియోజకవర్గంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అక్రమ అరెస్టులు, కేసులతో ప్రతిపక్షాల గొంతును నొక్కుతున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

## ఆదివాసీల నిజాయితీ బంగారం

### మేడారంలో దొరికిన 3.5 తులాల పుస్తెలతాడు అప్పగించిన ఉపాధ్యాయ దంపతులు..!

### నిజాయితీకి బ్రాండ్ అంబాసిడర్లు ఆదివాసీలు..

### రూ. 6 లక్షల విలువైన బంగారాన్ని బాధితులకు అందజేసిన పి.డి. పూర్ణిమ నాగేశ్వరరావు

మహాదేవపూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్కసారలమ్మ మహా జాతరలో ఆదివాసీల నిజాయితీ మరోసారి చాటిచెప్పబడింది. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే కాదు, విలువైన వస్తువులు దొరికినప్పుడు వాటిని తిరిగి యజమానులకు అప్పగించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు ఆదివాసీ ఉపాధ్యాయ దంపతులు. వివరాల్లోకి వెళ్తే..జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా (పీడీ) పనిచేస్తున్న పూర్ణిమనాగేశ్వరరావు దంపతులు మేడారం జాతరకు వెళ్లారు. ఈ క్రమంలో వారికి జాతర ప్రాంగణంలో సుమారు మూడున్నర తులాల బంగారు పుస్తెలతాడు దొరికింది. దీని ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు 6 లక్షల రూపాయలు ఉంటుందని అంచనా. వస్తువు విలువ కంటే బాధితుల వేదన ముఖ్యమని భావించిన ఆ దంపతులు, వెంటనే హోంగార్డు పీర్ల లింగబాబు, గుర్బింగా బాపు, పీడీ విజయలక్ష్మి ృ, కొండ గొర్ల సంతోష్, రేనేశ్వర్ టీచర్ ల సమక్షంలో బాధితులను గుర్తించి ఆ బంగారాన్ని వారికి సురక్షి తంగా అందజేశారు. తమ కష్టార్జితమైన మంగళసూత్రాన్ని తిరిగి పొందిన బాధితురాలు కన్నీటి పర్యంతమవుతూ ఆ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయం తెలిసిన స్థానికులు, అధికారులు మరియు తోటి ఉపాధ్యాయులు "నిజాయితీ అంటే ఆదివాసీల బ్రాండ్" అంటూ పూర్ణిమనాగేశ్వరరావు దంపతులను కొనియాడుతున్నారు. మేడారం సాక్షి గా వారు చాటిన ఈ మానవత్వం అందరికీ ఆదర్శప్రాయమని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

## కేసీఆర్‌పై అక్రమ కేసులు రాజకీయ కక్షసాధింపే

### మహాదేవపూర్‌లో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

### మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత ఆధ్వర్యంలో భారీ నిరసన

మహాదేవపూర్, ఫిబ్రవరి 1, ప్రభావతవార్త



తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత నేతృత్వంలో మహాదేవపూర్ మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో మహాదేవపూర్ హోరెత్తింది. ఉద్యమకారుడిపై కేసులా..? కేదారి గీత హెచ్చరిక...!ఈ నిరసన కార్యక్రమంలో కేదారి గీత మాట్లాడుతూ.. సాధ్యం కాదు అనుకున్న తెలంగాణను తన ప్రాణాలకు తెగించి సాధించిన 'తెలంగాణ మహాత్ముడు' కేసీఆర్ అని కొనియాడారు. అలాంటి నాయకుడిపై అక్రమ కేసులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. పాలనను గాలికి వదిలేసి, కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యలకే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆమె విమర్శించారు. తెలంగాణ గడ్డ ఉద్యమాలకు పురిటిగడ్డ అని, ఉద్యమ నాయకుడిపైనే కయ్యానికి కాలు దువ్వితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆమె హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో మహాదేవపూర్ మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కేసీఆర్‌పై పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.

# ఇండిపెండెంట్ అభ్యర్థి విస్తృత ప్రచారం

భూపాలపల్లి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 28 వార్డులో ఐఎన్టీయూసీ, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ బలపరుస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి గడిపే చక్రపాణి ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఐ ఎన్ టి యు సి, సింగరేణి



కాలరీస్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులతో కలిసి 28వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తనను ఆదరించి గెలిపిస్తే వార్డు సమస్యలను పరిష్కరించుటకు నిరంతరం కృషి చేస్తానని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పార్టీల కతీతంగా ఓటు వేసి గెలిపించాలని గడిపే చక్రపాణి ఓటర్లను అభ్యర్థించారు.

# తెలంగాణ అభివృద్ధి ప్రదాత కేసీఆర్‌పై సిట్ నోటీసులు సరికాదు

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ని సిట్ విచారణ పేరుతో ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నారంటూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత ఆందోళనలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర సాధకుడు తెలంగాణ స్వాప్నికుడు కేసీఆర్‌కి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము కుట్టపూరితంగా నోటీసు పంపించి విచారణ పేరుమీద అవమానాలకు గురి చేసిందన్నారు. కుంభకోణాల్లో మునిగిపోయిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వాటి నుంచి తప్పించుకునేందుకు రోజురోజుకు కొత్త కొత్త నాటకాలకు తెరలేపుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ కుట్రపూర్వతంగా నోటీసు పంపించి తెలంగాణ ప్రజలకు రోజుకో సినిమా చూపిస్తున్నారన్నారు. ఒక్క హామీ నెరవేర్చలేని వాళ్ళు మున్సిపల్ ఎన్నికల్లో భూస్థాపితం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలని మలినం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన కుంభకోణాలను కోర్టు స్వయంగా విచారణకు ఆదేశించినప్పటికీ, ఆ విచారణను ఎదుర్కొనే ధైర్యం లేక కాంగ్రెస్ పార్టీ నాయకులు వెనక్కి తగ్గడం ప్రజలకు అర్థమవుతుందన్నారు. నిజాలు బయటకు వస్తాయన్న భయంతోనే విచారణకు దూరంగా ఉండే ప్రయత్నం చేస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ స్పష్టంగా భావిస్తోందన్నారు. ప్రజలను మభ్యపెట్టే దొంగ నాటకాలకు, అబద్ధపు ప్రచారాలకు ఇక అవకాశం లేదని బిఆర్ఎస్ పార్టీ హెచ్చరిస్తోందన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరగకుండా చేయడానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాలతో స్థానిక నాయకులు కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. అర్ధరాత్రి వేళల్లో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, కార్యకర్తలను బెదిరించడం వంటి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ తరహా భయభ్రాంతుల రాజకీయాలకు బిఆర్ఎస్ పార్టీ భయపడేది లేదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు చివరి వరకు పోరాడుతుందని స్పష్టం చేశారు. నర్సంపేటలో ఎలాంటి ఒత్తిళ్లు, బెదిరింపులు, అక్రమ చర్యలు లేకుండా నిర్మలమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలన్నదే మా లక్ష్యమన్నారు. ఏకపక్ష పాలనకు, దోపిడీ రాజకీయాలకు ఇక ముగింపు పలకాలన్నదే నర్సంపేట ప్రజల ఆకాంక్ష అన్నారు. ఆ ఆకాంక్షను నెరవేర్చగల శక్తి బిఆర్ఎస్ పార్టీకే ఉందని మేము నమ్ముతున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే నర్సంపేట ప్రజలకు స్థిరమైన పాలన, అభివృద్ధి, సంక్షేమం తప్పకుండా అందుతుందన్నారు. ఉదయం నర్సంపేట నియోజకవర్గానికి సంబంధించిన అన్ని స్థానాల అభ్యర్థుల వివరాలను ప్రకటించి, ప్రజల ముందుకు వెళ్లనున్నామన్నారు. ప్రజలే మా బలం, ప్రజలే మా ఆశ్రయం అన్న నమ్మకంతో ముందుకు సాగుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్నటువంటి మున్సిపల్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి కేసీఆర్ గౌరవాన్ని నిలబెట్టాలని తెలంగాణ ప్రజలను నర్సంపేట ప్రజలను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, నియోజకవర్గా కోఆర్డినేటర్, జిల్లా నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్, ఎన్నికల కన్వీనర్, నియోజకవర్గ యూత్ కన్వీనర్, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు, రూరల్ మండల కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ సౌమ్య మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

గంజాయి స్మగ్లర్ల దాడిలో గాయపడి మృతి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతికి కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ ఉన్నత పోలీస్ అధికారులను కోరుతూ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా బొజ్జతారకం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వ రాపు రమేష్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ గత నెల 23న నిజామాబాద్ శివారులో గంజాయి రవాణా చేస్తున్న ముఠాను పట్టుకోడానికి అక్కడికి వెళ్లిన ఎక్సైజ్ కానిస్టేబుల్ పై కారుతో యాక్సిడెంట్ చేసి తీవ్రంగా గాయపరిచిన దుండగులను కఠినంగా శిక్షించి ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కఠినమైన చర్యలు తీసుకొని డ్యూటీలో ఉండే పోలీస్ ఎక్సైజ్ ఇతర ప్రభుత్వ అధికారులకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలోనే నిత్యం ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న పోలీస్ ఎక్సైజ్ అధికారులపై సిబ్బందిపై దాడులు చేస్తున్న దుండగులకు సరైన శిక్ష విధించి తెలంగాణ రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ కల్తీ మద్యం రవాణా చేస్తున్న దుండగులను కఠినంగా శిక్షించి గంజాయి డ్రక్స్ భారీ నుండి యువతను కాపాడాలని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం పోలీసు ఎక్సైజ్ ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సౌమ్య కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషన్ ప్రకటించాలని, తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు విచ్చలవిడిగా రవాణా చేస్తున్న డ్రగ్స్ గంజాయిని పూర్తిస్థాయిలో అరికట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు.

# సిట్ నోటీలకు వ్యతిరేకంగా నిరసన

నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

కెసిఆర్‌పై సిట్ విచారణకు నిరసనగా నల్లజెండాలతో బిఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల కమిటీ ఆధ్వరనయంలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర బి.ఆర్.ఎస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పెద్ది సుదర్శన్ రెడ్డిల పిలుపుమేరకు ఆదివారం నర్సంపేట రూరల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో లక్నపల్లి గ్రామంలో నల్ల జెండాలతో శాంతియుత నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కోమాండ్ల గోపాల్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహ రాములు, క్లస్టర్ ఇన్చార్జీలు కొడారీ రవి, మోటూరి రవిలు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సీటు నోటీసులు జారీ చేయడం అంటే తెలంగాణ సమాజాన్ని మొత్తం అవమానపరచడమే అని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సమయంలో ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సిట్ నోటీసులు పంపించి ఇబ్బంది పెట్టాలని చూస్తున్నాడని ఇట్టి చర్యను తెలంగాణ సమాజం మొత్తం వ్యతిరేకించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్చార్జీలు కట్ల సుదర్శన్ రెడ్డి, బండారి రమేష్, లక్నేపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు పాతకాల కోమ్మాలు, మండల యూత్ అధ్యక్షుడు గన్న రాజేష్ రెడ్డి, గాదం రాజ్ కుమార్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు మంచిక హరీష్, పెండ్యాల స్వామి, బగ్గి రాజు, తూతూర్తారు రమేష్, పెండ్యాల మునీందర్, మిట్టగడుపుల చిరంజీవి, అల్లె రవికుమార్, బీరం మాధవరెడ్డి, కోమల్ల భాస్కర్ రెడ్డి, అల్లె రాజు, బండారి రమేష్, చిన్నపెల్లి నర్సింగం, పత్రి కుమారస్వామి, యశోద నర్సింగం, యశోద హరీష్, కొమ్మ రవి, గజ్జి రాము, చుండు ప్రశాంత్, దగ్గుల లింగయ్య, కాలే రాజు, జినుకల విజేందర్, దేసింగరావు, మిడిమలపు అనిల్ రెడ్డి, బండి సాంబయ్య, కత్తుల వెంకటేశ్వర్లు, పురాని రవీందర్, షేక్ రఫీ, మాట్ల రాజు, నాసు రాజు, ఆరెపల్లి రాజేందర్, ఈరెల్లి సాంబయ్య, జినుకల శంకర్, వడ్లకొండ కిషన్, భూసాని నరేష్, శనిగరం సురేష్, ఈరెల్లి సురేందర్, సయ్యద్ బషీర్, మేకల సదానందం, పోలేపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడొద్దు

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



నర్సంపేట సిటిజన్ క్లబ్ ఫంక్షన్ హాల్ లో పట్టణానికి చెందిన అంకాల దుర్గాప్రసాద్ కూతురి సారీ ఫంక్షన్ కు విచ్చేసిన ఎమ్మెల్యే మాధవరెడ్డి వారి అమ్మాయిని ఆశీర్వదించారు. ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ రహిత విస్తరాకు ప్లేట్స్ లో విందునుస్వీకరించారు.. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ రహితం గా విందును విస్తరాకు ప్లేట్స్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. విందుకు విచ్చేసిన వారందరి ఆరోగ్యాన్ని రక్షించినవారయ్యారని వారిని అభినందించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్లేట్స్ ,కవర్ ల లో వేడివేడి ఆహారం తీసుకొని అనారోగ్య పాలు కావొద్దన్నారు.. ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించి గాలి, నీరు, భూమి నీ కలుషితం చేయొద్దన్నారు.. ప్లాస్టిక్ రహిత విందు ఏర్పాటుకు సహకరించిన ఏ.ఎస్.ఆర్ స్వచ్ఛంద సంస్థనిర్వాహకులు ఎర్రబోయినరాజశేఖర్ ను కూడాఅభినందించారు. ఈ కార్యక్రమంలో డఫోడీల్స్ స్కూల్ ఛైర్మన్ చింతల నరేందర్, నిరంజన్, పెండెం రామానంద్, లక్ష్మణ్, అంకాల సాంబయ్యా, వేములసాంబయ్యా, నాయకులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ ఒకరి మృతి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

మండలంలోని లింగాపురం గ్రామంలో చికిత్స పొందుతూ ఒకరు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన ఎడ్ల సాంబయ్య అనే వ్యక్తి జనవరి 30న ఇంటికి వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు క్రిందపడ్డాడన్నారు. డీంతో తలకు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందారన్నారు. మృతుడి సోదరుడు సారయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# పోగొట్టుకున్న బంగారం అప్పగించిన కండక్టర్ యాకుబ్‌పాషా

నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



నర్సంపేట ఆర్టీసీ డిపో కండక్టర్ యాకూబ్ పాషా స్టాఫ్ నెంబర్ 652627 నర్సంపేట సత్యమార్గంలో వ్యవహరించారు. శనివారం మేడారం నుండి ఆర్టీసీ బస్సులో కుటుంబ సభ్యులతో తిరుగు ప్రయాణం చేసిన జంగా అన్నమ్మ తన బంగారు ఉంగరం, మెడ చైన్, కర్చీఫ్ లో పెట్టుకొని ముడి వేసుకొని ఆ కర్చిప్ ను తన బ్యాగులు భద్రపరచుకోని ఆర్టీసీ బస్సులో వస్తుండగా చలికి మార్గమధ్యంలో బ్యాగు నుండి శాల్వా తీసుకున్న క్రమంలో బంగారు ఉంగరం, చైన్ తో ముడివేసిన కర్చిప్ బస్సులో పడిపోయింది, బస్సు నర్సంపేటకు చేరుకోగా ఇంటికి చేరుకున్న అన్నమ్మ తన బ్యాగులో చూసుకోగా బంగారం లేదు. బస్సులో పడిపోయి ఉండవచ్చు అని విలపిస్తూ నర్సంపేట ఆర్టీసీ డిపోకు వెళ్లి బస్సు వివరాలు సేకరించగా కండక్టర్‌కు ఫోన్ చేయగానే కండక్టర్ మమ్మద్ పాషా స్పందించి అమ్మ మీరు ఏడవకండి మీ బంగారం బస్సులో నాకు దొరికింది. నేను డ్యూటీలో ఉన్నాను రేపు నర్సంపేటకు రాగానే ఇస్తాను అని చెప్పి ఆదివారం రోజున మహమ్మద్ పాషా తనే స్వయంగా ఫోన్ చేసి బంగారం ఉంగరం మెడ చైన్ బాదితురాలికి ఇచ్చారు. నేటి సమాజంలో మానవత్వం ఉన్నవారు మచ్చుకైన లేకపోవడం లాంటి రోజుల్లో నూటికో కోటికో ఒక్కడే ఒక్కడే కంటికి కనబడతారు. అన్నట్టు మన నర్సంపేట డిపో కండక్టర్ మహమ్మద్ యాకుబ్ పాషా. తన నిక్కచ్చికి, చిత్తశుద్ధికి పలువురు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. తన నిజాయితీకి ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తుందని పలువురు కొనియాడారు.

# జాతర విజయంలో పారిశుధ్య సిబ్బంది సేవలు అనిర్వచనీయం : మంత్రి సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**

ప్రపంచ ప్రసిద్ధ మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర సందర్భంగా చేపట్టిన పారిశుధ్య నిర్వహణపై పంచాయతీరాజ్, శానిటేషన్ శాఖల సిబ్బందితో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి మేడారంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తులు హాజరైన మహా జాతరను పరిశుభ్రంగా, సురక్షితంగా నిర్వహించడంలో పారిశుధ్య సిబ్బంది కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. జాతర కాలమంతా నిరంతరంగా క్షేత్రస్థాయిలో పనిచేసి, మేడారాన్ని పరిశుభ్రంగా ఉంచి నందుకు సిబ్బందికీ ధన్యవాదాలు తెలిపారు. జాతర ముగిసిన తర్వాత కూడా పారిశుధ్య పనులు ఎంతో ముఖ్యమని పేర్కొన్న మంత్రి, మేడారంలో పూర్తిస్థాయిలో పరిశుభ్రత సాధించే వరకు శానిటేషన్ సిబ్బంది విధులు కొనసాగించాలని ఆదేశించారు. మేడారానికి రాకపోకలు సాగించిన రహదారులు, పరిసర ప్రాంతాలు గద్దెల ప్రాంగణాలు, భక్తుల బస ప్రాంతాలు పూర్తిగా శుభ్రపడి, స్వచ్ఛమైన మేడారాన్ని గ్రామస్తులకు అప్పగించే వరకు అధికారులు, సిబ్బంది



క్షేత్రస్థాయిలోనే పనిచేయాలని స్పష్టం చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేసి, మేడారాన్ని పూర్తిగా పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. జాతర అనంతరం కూడా అదే బాధ్యతతో పనిచేసి, గ్రామస్తులకు స్వచ్ఛమైన మేడారాన్ని అప్పగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి పి ఓ వెంకయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరపై తప్పుడు ప్రచారంపై నిప్పులు చెరిగిన సీతక్క

**పారిపోయే రకం కాదు పరిగెత్తించే రకం నేను మంత్రి సీతక్క. జాతరపై సుదీర్ఘంగా మాట్లాడిన సీతక్క.**

**మంగపేట ఫిబ్రవరి 01, ప్రభాతవార్త.** ఆదివాసి బిడ్డను. పారిపోయే రకాన్ని కాదు ప్రజల కోసం భక్తుల కోసం పంతం నెగ్గించుకునే రకాన్ని మేడారంలో ఆదివారం అధికారులతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వాహంచారు. సమావేశంలో సమ్మక్క సారక్క జాతరపై తప్పుడు ప్రచారంపై సీతక్క నిప్పులు చేరిగారు. ప్రపంచ ప్రసిద్ధ మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా తనపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. మనసా-వాచా-కర్మణా చిత్తశుద్ధితో ఆదివాసీల అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం పరితపించే ఆదివాసి బిడ్డను తాను అని పేర్కొన్నారు. తాను పారిపోయే రకం కాదని, భక్తులు-ప్రజల కోసం పంతం నెగ్గించుకునే రకమని స్పష్టం చేశారు. ఆదివాసి అస్తిత్వం, తల్లుల పట్ల అచంచల భక్తి తన జీవన విధానమని, మేడారం జాతర దిగ్విజయాన్ని జీర్ణించుకోలేక కొందరు చేసే కుట్రలకు భయపడబోనని మంత్రి తెలిపారు. జాతరను విజయవంతంగా నిర్వహించినట్లే, జాతర అనంతరం చేపట్టాల్సిన పనులన్నీ సమర్థంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. ఐదువేలకు పైగా పారిశుధ్య సిబ్బందిని నియమించి మేడారం పరిసరాలను పూర్తిగా పరిశుభ్రం చేస్తున్నామని, రేయింబవళ్లు కష్టపడి పనిచేసిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. వీఐపీల అధిక రాకపోకల కారణంగా కొన్ని చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడిన మాట వాస్తవమేనని, ఆ సమయంలో ఆర్టీసీ బస్సులు



కూడా చిక్కుకుపోయాయని మంత్రి వివరించారు. అయితే ఘట్టమ్మ దేవాలయం వద్ద ట్రాఫిక్ జామ్ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఘట్టమ్మ దర్శనం అనంతరం సమ్మక్కకు వచ్చే సంప్రదాయం దృష్టిలో ఉంచుకుని అక్కడ సజావుగా రాకపోకలు కొనసాగించగలిగామని చెప్పారు. ఈసారి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించగలిగామని తెలిపారు. భక్తితో పాటు బాధ్యత, సంయమనం పాటిస్తూ దర్శనాలకు రావాలన్న ప్రభుత్వ విజ్ఞప్తి ఫలించిందని, అందుకే జాతర బ్రహ్మాండంగా సాగిందని మంత్రి పేర్కొన్నారు. సమ్మక్క-సారలమ్మలతో తమకు భావోద్వేగ బంధం ఉందని, అందుకే ప్రతి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించామని చెప్పారు. గుడి నిర్మాణ బాధ్యతను ప్రభుత్వం భుజాన వేసుకుందని, జాతరకు ముందే శాశ్వత నిర్మాణ పనులు పూర్తి కావడం వల్లే భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిందని తెలిపారు. గతంలో జాతరకు ముందు రోజుకు ఒకటి-రెండు లక్షల మంది మాత్రమే వచ్చేవారని, కొత్త గుడి నిర్మాణం అనంతరం ఒక్క రోజులోనే ఎనిమిది లక్షల మంది వరకు భక్తులు తరలివచ్చారని చెప్పారు. తాత్కాలిక ఏర్పాట్లకు బదులు శాశ్వత ఏర్పాట్లు చేయడం వల్లే ఈ రద్దీ సాధ్యమైందని వివరించారు. త్రాగునీరు, టాయిలెట్లు ముందస్తుగానే సిద్ధం చేశామని తెలిపారు. సమ్మక్కను సకాలంలో గద్దెలపైకి తీసుకురావడంలో పూజారులు సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు. కొంతమంది కొత్త పోలీస్ సిబ్బంది పూజారులను గుర్తించలేక పొరపాటు జరిగిందని, అది ఉద్దేశపూర్వకమైంది కాదని స్పష్టం చేశారు. క్యాబినెట్ ఒకరోజు మేడారంలోనే ఉండి నిర్ణయాలు తీసుకోవడం చరిత్రాత్మకమని మంత్రి పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శుక్రవారం వీఐపీ తాకిడి ఎక్కువగా ఉండటంతో కొందరు వీఐపీలు 30 నుంచి 40 వాహనాలతో రావడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడిందని, ఆ సమయంలో కూడా రాజకీయాలు చేయడానికి కొందరు ప్రయత్నించారని విమర్శించారు. అయినా సాధారణ భక్తులు పూర్తి స్థాయిలో సహకరించడంతో పసర దారిలో ట్రాఫిక్ జామ్ లేకుండా నిర్వహించగలిగామని చెప్పారు. భక్తులు సజావుగా దర్శనాలు చేసుకుని ఆనందంతో తిరిగి వెళ్లారని, కొంతమంది భక్తులకు కలిగిన అసౌకర్యానికి ప్రభుత్వం చింతిస్తున్నదని తెలిపారు. ఈ జాతర అనుభవాల ఆధారంగా వచ్చే జాతరలో ట్రాఫిక్ జామ్ పూర్తిగా లేకుండా మరింత పటిష్ట చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తల్లుల జనప్రవేశం నుంచి వనప్రవేశం వరకు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించామని, ఆ అప్రమత్తత వల్లే కోట్లాది మంది భక్తులు వచ్చినా సజావుగా దర్శనాలు సాధ్యమయ్యాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మేడారం జాతరలో ప్రమాదాలు జరుగుతాయని కొందరు స్వామీజీలు తప్పుడు ప్రచారాలు చేశారని, సమ్మక్క-సారలమ్మలపై ప్రజల్లో పెరుగుతున్న భక్తిని కొందరు తట్టుకోలేకపోతున్నారని ఆమె వ్యాఖ్యానించారు.

# సిట్ విచారణతో బిఅర్ఎస్ పార్టీపై అక్కసు

**వెంకటాపురం ప్రభాతవార్త**

సిట్ విచారణ పేరుతో బి ఆర్ ఎస్ కార్యకర్తల్లో ఆందోళనలోకి నెట్టే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తుందని బి అర్ ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు ,సీనియర్ నాయకులు గొడవర్తి నర్సింహ మూర్తి ఆరోపించారు. వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ర్యాలీగా అంబేద్కర్ సెంటర్ నుండి ఎన్టీఆర్ సెంటర్ వరకు నిరసన వ్యక్తం చేసారు. మాకొద్దు నాయనా కాంగ్రెస్ పాలన అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రధాన రహదారి పై కూర్చుని నిరసన వ్యక్తం చేసారు. మున్సిపల్ ఎన్నికల్లో బి అర్ ఎస్ పార్టీ పై బురుద చల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సిట్ నోటీసుల పేరుతో ప్రజలను పక్కదారి పట్టించి ఓట్లు దండుకునే దురుద్దేశంతో చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించినటువంటి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి సిట్ నోటీస్ ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ ఎంతగా దిగజారిపోయి రాజకీయాలు చేస్తున్నారో అర్థం అవుతుందన్నారు. మున్సిపల్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టెం రవికుమార్, వేల్పూరి లక్ష్మీనారాయణ, దామోదర్, చెరుకూరి సతీష్, నాగేంద్ర, గడ్డం వివేక్, సీనియర్ నాయకులు శాంతమూర్తి యాదవ్, ఆలుబాక సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి, వి ఆర్ కె పురం సర్పంచ్ రమ్య, వీరభద్రారం సర్పంచ్ సోలం ఓంపతి, సూరవేడు సర్పంచ్ ఇర్ప మురళి, మాజీ సర్పంచులు పూనెం శ్రీదేవి, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ వెల్లడించారు.

# కెసిఆర్ పై రాజకీయ కక్ష సాధింపు చర్య సిగ్గుచేటు

**ప్రజల దృష్టి మళ్లించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ విచారణకు తెర లేపింది**

**బిఆర్ఎస్ నేతలు సునీల్ కుమార్**



**మల్లారెడ్డి ప్రభాతవార్త ఏటూరు నాగారం ఫిబ్రవరి 1:** కెసిఆర్ పై రాజకీయ కక్ష సాధింపు చర్య అత్యంత సిగ్గుచేటు అని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలు బయటపడతాయని ప్రజల దృష్టి మళ్లించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ విచారణకు తెర లేపిందని బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి మండిపడ్డారు. ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మరియు ములుగు నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి బడే నాగజ్యోతి గార్ల ఆదేశాల మేరకు బి ఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన రాలి ధర్నా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమం ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హోరెత్తించారు . ఈ సందర్భంగా బి ఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ కేసీఆర్ పై రాజకీయ కక్షసాధింపును సహించబోం అని తెలంగాణ రాష్ట్ర నిర్మాత, మాజీ ముఖ్యమంత్రి గౌరవనీయులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు( కెసిఆర్) ను ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ ఇవాళ భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు పదేళ్లపాటు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన మహోన్నత నాయకుడిని ఇలా రాజకీయ కక్షతో వేధించడం , అక్రమ కేసులతో బీఆర్ఎస్ నాయకత్వాన్ని భయపెట్టలేరని, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే రేవంత్ సర్కార్‌కు సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, సప్పిడి రాంనర్సయ్య, తాడూరి రఘు, ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్దార్ పాషా, కర్రె రవీందర్, మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, మాదరి రామయ్య, అల్లి శ్రీనివాస్, ఎక్కడి కోటయ్య, కుమ్మరి చంద్రబాబు, కోనేరు నాగేష్, గార ఆనంద్, జాడి భోజరావు, దొడ్డ కృష్ణ , కాళ్ల రామకృష్ణ, ఈసం స్వరూప, బండి లక్ష్మి, సంగం లక్ష్మి, వార్డు మెంబర్ లు కొండాయి చిన్ని, కిరణ్, బట్టు గోపి , బాలకృష్ణ, అంగాల వీరన్న , బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమిష్టిగా కృషి చేయాలిఇనగాల యువసేన పట్టణ అధ్యక్షుడు బొచ్చు రాకేష్

పరకాల ఫిబ్రవరి 1( ప్రభాత వార్త



)పరకాల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గెలుపొందేలా పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని పరకాల యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు, ఇనగాల యువసేన పట్టణ అధ్యక్షుడు బొచ్చు రాకేష్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన అంటే ఏమిటో ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఆయన అన్నారు. ఇదే పాలన మరో ఐదు సంవత్సరాలు కొనసాగాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. పరకాల పట్టణంలో మునిసిపాలిటీ చైర్మన్ కుర్చీ ఈసారి ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ కైవసం అవుతుందని బొచ్చు రాకేష్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, పరిష్కార దిశగా పని చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, అందుకే ప్రజలు కాంగ్రెస్ వైపే చూస్తున్నారని ఆయన అన్నారు. పట్టణ అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. మునిసిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని, ఇంటింటి ప్రచారం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. నాయకులు, కార్యకర్తలు, యూత్, మహిళా విభాగాలు అందరూ ఐక్యంగా ముందుకు సాగితే విజయం కాంగ్రెస్ పార్టీదేనని బొచ్చు రాకేష్ అన్నారు. పరకాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి చరిత్రాత్మక విజయం అందిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం.

మాజీ వైస్ ఎంపిపీ చందా కుమారస్వామి

నడికుడ,ఫిబ్రవరి 01(ప్రభత వార్త):



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ సాధకుడు కేసీఆర్ నీ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో సిట్ నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తూ, నేడు నడికుడ మండలము వరికోల్ గ్రామం లో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమాములో నడికూడ మండల మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి మాట్లాడతూకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ఖిసిట్ఖి విచారణ కేవలం మన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను వేధించడానికి, ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించడానికి వేసిన ఒక ఎత్తుగడ. విచారణ పేరుతో భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారు.హామీల నుంచి తప్పించుకునే ప్రయత్నంప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేక, రైతుల రుణమాఫీ పూర్తి చేయలేక, నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వం వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తోంది. అభివృద్ధి ఆగిపోయింది, కానీ కక్ష సాధింపు చర్యలు మాత్రం వేగంగా సాగుతున్నాయి అన్నారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొగ్గెల కుమారస్వామి బిఆర్ఎస్ వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## కనుల పండువగా అర్వపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 01 (ప్రభాత వార్త):

అర్వపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వార్షిక కళ్యాణోత్సవం ఆదివారం రాత్రి అత్యంత వైభవంగా, కనుల పండువగా జరిగింది. మధ్యాహ్నం నుంచే భక్తులు భారీగా తరలి రావడంతో దేవాలయం పరిసరాలు సందడిగా మారాయి. గ్రామం మరియు చుట్టుపక్కల మండలాల నుంచి వచ్చిన భక్తులు మంగళహారతులు, తాళంబ్రాల బియ్యం ఎ కళ్యాణ దర్శనం అనంతరం భక్తులకు తాళంబ్రాలు, ప్రసాదాలు అందజేయగా, ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## సమాజ సేవలో విద్యార్థులు ముందుండాలి

ధర్మసాగర్ ఫిబ్రవరి 1 ( ప్రభాతవార్త



):సమాజసేవలో విద్యార్థులు ముందుండాలి అని ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్(కే.యూ) డాక్టర్ ఈసం నారాయణ అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ హనుమకొండ శీతకాల ప్రత్యేక శిబిరంలో 7వ రోజు ముగింపు సమావేశం కళాశాల ప్రిన్సిపల్ ఆర్ శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజ సేవలో ముందుండాలని సమాజంలో అనేక రుగ్మతలను రూపుమాపాలని ఎన్ఎస్ఎస్ క్యాంపు ద్వారా విద్యార్థులు గ్రామాల్లో ఉన్నటువంటి వాతావరణ పరిస్థితుల్ని గమనించాలని ప్రజల్ని చైతన్య పరచాలని అనేక రకమైనటువంటి చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని మూఢనమ్మకాలను నిరక్షరాస్యత నిర్మూలించాలని ఎయిడ్స్ తరిమికొట్టాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సమాజంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఒక ప్రత్యేకత ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా విచ్చేసినటువంటి గ్రామ సర్పంచ్ నరిశెట్టి సుధాకర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామానికి సేవ చేయడం మా అదృష్టమన్నారు.సమాజ సేవలో ఈ వాలంటీర్లు అనేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసినటువంటి రిటైర్డ్ ప్రిన్సిపల్ ఎస్ ధర్మేంద్ర మాట్లాడుతూ విద్యార్థులు గ్రామానికి వచ్చి సేవ చేయడం సామాజిక సర్వే చేయడం ప్రజల్ని చైతన్యవంతులను చెయ్యడం విద్యార్థులకు సమాజం పట్ల అవగాహన కల్పించడం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ప్రవీణ్ కుమార్ ఎన్ఎస్ఎస్ కేయూ అడ్వైజర్ కమిటీ మెంబర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రక్తదానంలో ముందుండాలని రక్త దానం చేయడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడినట్లు అవుతుందని అన్నారు.ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ రాజ్ కుమార్ అధ్యాపకులు కే శ్రీదేవి జ్యోతిర్మయి శోభ రేవతి సువర్ణ అరుణ్ ప్రభాత్ రాజేంద్రప్రసాద్ విజయ్ చందర్ భవాని సాగర్ రమేష్ రాజేందర్ వార్డు సభ్యులు మాదాసి కుమార్ బేరే కోటి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అగ్రంపాడు సమ్మక్క-సారలమ్మ జాతరలో వైద్య ఆరోగ్యశాఖ విశేష సేవలు

4,452 మంది భక్తులకు చికిత్స : జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్ప

ఆత్మకూరు ప్రభాతవార్త ఫిబ్రవరి 1



అగ్రంపాడు సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ భక్తులకు సకాలంలో వైద్య సేవలు అందించిందని హనుమకొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు. ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాలుగు రోజుల పాటు జాతర ప్రాంగణంలో ప్రత్యేక వైద్య ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.జాతర కాలంలో నిర్వహించిన వైద్య శిబిరాల ద్వారా 4,452 మంది భక్తులకు చికిత్స అందించగా, 67 మందిని ఆసుపత్రిలో చేర్చి, 24 మందికి కుట్లు వేశారు. పరిస్థితి విషమంగా ఉన్న 8 మందిని వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అత్యవసర వైద్య వాహనం 24 గంటలు అందుబాటులో ఉంచి సకాలంలో స్పందించినట్లు తెలిపారు.వైద్యులు, నర్సులు, ఆరోగ్య కార్యకర్తలతో కూడిన బృందం నాలుగు చోట్ల శిబిరాల ద్వారా సేవలు అందించిందని, జాతరను ఆరోగ్యపరంగా విజయవంతంగా నిర్వహించడంలో వైద్య సిబ్బంది సేవలు ప్రశంసనీయమని డాక్టర్ అప్పయ్య అన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి

.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి.

శాయంపేట,ఫిబ్రవరి 1,(ప్రభాతవార్త):



ఈనెల 8వ తారీకు రోజున భూపాలపల్లి జిల్లా లో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చి రెడ్డి గారు పిలుపునిచ్చారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం శాయంపేట మండల కేంద్రంలోని ఎస్వీకేకే ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చి రెడ్డి మాట్లాడుతూ సీఎం సభకు జన సమీకరణ చేయడం కోసం మండల నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గం లోనే శాయంపేట మండలం నుంచి జనం అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా చూడాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని, పాత విధంగానే పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రతి గ్రామపంచాయతీ నుంచి తీర్మానాలు చేసే విధంగా చొరవ తీసుకోవాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాసని చంద్రప్రకాష్ చల్లా చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మారపల్లి రవీందర్, చిందం రవి, నిమ్మల రమేష్ హైదర్, అబ్బు ప్రకాష్ రెడ్డి, శానం జంగారెడ్డి మామిడిపల్లి సాంబయ్య సాదు నాగరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు , అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ పోలీస్ బందోబస్తు మధ్య సమ్మక్క-సారలమ్మ జాతర హుండీల తరలింపు

ఆత్మకూరు: ప్రభాత వార్తా ఫిబ్రవరి 1



అగ్రంపహాడ్ లోఇటీవల నిర్వహించిన సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తులు సమర్పించిన 58 హుండీలను వరంగల్ లోని శ్రీ వెంకటేశ్వర దేవాలయానికి భారీ పోలీస్ బందోబస్తు మధ్య సురక్షి తంగా తరలించారు. ఈ తరలింపు ప్రక్రియలో పోలీస్, రెవెన్యూ అధికారులు, ఆలయ సిబ్బంది సమన్వయంతో పాల్గొన్నారు.హుండీల తరలింపుకు ప్రత్యేక వాహనాలనువినియోగించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు పర్యవేక్షణ నిర్వహించడంతో కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

## పల్లెర్లవాసి సోలాపూర్ లో కార్పొరేటర్ గా ఎన్నికైన చేనేత సంఘం సన్మానం

ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 1 ప్రభాత వార్త.

ఆత్మకూరు ఎం మండలంలో పల్లెర్ల వాసి సోలాపూర్ లో కార్పొరేటర్ గా ఎన్నికైన గుర్రం సత్యనారాయణ కు పద్మశాలి చేనేత సహకార సంగం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం కోసం కష్టపడుతూ వారి సంక్షేమైనా దేంగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు పద్మశాలీలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగడానికి నా వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు అనంతరం సర్దాయ సర్వాయి పాపన్న, బిజెపి జండాలను పూలమాలవేసి జెండా అని ఆవిష్కరించారు అనంతరం అతనికి సర్పంచ్ తండా మంజుల నరసింహ గౌడ్ పూలమాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి వార్డు సభ్యులు ఏలూరు సుదర్శన్ భార్గవి సత్యనారాయణ మణికాంత్ గౌడ్ మల్లారెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## సిట్ నోటీసులు కక్ష రాజకీయాల పరాకాష్ట

**నడికుడ,ఫిబ్రవరి 01(ప్రభత వార్త)**

:తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ సాధకుడు కేసీఆర్ గారికి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో సిట్ నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తూ, పరకాల నియోజకవర్గం నడికుడ మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తెలంగాణ ప్రజల గుండెచప్పుడు అయిన కేసీఆర్ పై అక్రమ కేసులు, సిట్ నోటీసులతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని తీవ్రంగా మండిపడ్డారు.తెలంగాణ సాధన కోసం ఉద్యమించిన నాయకుడిని లక్ష ్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్యంపై నేరుగా దాడి చేయడమేనని ఆయన ఆరోపించారు.పాలనలో రెండేళ్లు గడిచినా ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేని సీఎం అనుముల రేవంత్ రెడ్డి, పాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్షాన్ని అణిచివేయడమే లక్ష ్యంగా



పెట్టుకున్నారని విమర్శించారు. సిట్ నోటీసులు చట్ట పరమైనవి కావని, పూర్తిగా రాజకీయ ప్రేరణతో కూడినవేనని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేసీఆర్ పై జారీ చేసిన సిట్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కక్ష రాజకీయాలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ సహించరని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని చల్లా ధర్మారెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కరా రేవంత్ సర్కార్ కు బుద్ధి చెప్పండి

**పరకాల ఫిబ్రవరి 1( ప్రభాత వార్త)**



భారత రాజ్యాంగం, చట్టాలపై కనీస అవగాహన లేకుండా కక్షపూరిత పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాజ్యాంగ స్ఫూర్తి ఏంటో అర్థమయ్యేలా బుద్ధి చెప్పాలని పరకాల పట్టణంలోని డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాజకీయ కక్షతో సిట్ నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ పాలనకు నిదర్శనమని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజల సమస్యలు పట్టని సీఎం రేవంత్ రెడ్డి గారు, తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు, నోటీసులతో రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు.

## పురపోరులోకి నూతన అభ్యర్థుల అరంగేట్రం

**( పరకాల ప్రభాతవార్త )**

పరకాల పురపాలక సంఘం ఎన్నికలలో కొత్త పోకడలు నెలకొననున్నాయి. నూతన అభ్యర్థులు పురపోరు బరిలోకి దిగేందుకు సన్నద్ధలవుతున్నట్లు సమాచారం. ఇందులో మహామహులే కౌన్సిలర్ లుగా పోటీ చేసేందుకు సమాయత్తం అవుతున్నారని రాజకీయ వ్యా!y.పరకాల మున్సిపల్ చైర్మన్ పదవి జనరల్ అభ్యర్థికి నిర్దేశించడంతో ఆసక్తి నెలకొందని చెబుతున్నారు. ఇదే క్రమంలో గత పాలక వర్గంలో ఉన్న మాజీ కౌన్సిలర్ లు కూడా తిరిగి పోటీ చేసేందుకు స్థిర చిత్తంతో ఉన్నారు. ఇప్పటికే తమ తమ కౌన్సిలర్ వార్డులలో తమ అనుయాయులను కలుసుకుంటూ ప్రచారం నిర్వహించుకుంటున్నారు. అయితే గత పురపాలక వర్గం ఉన్న మెజార్టీ కౌన్సిలర్ లు బిఆర్ఎస్ పార్టీకి చెందినవారే. కాగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ బిఆర్ఎస్ కౌన్సిలర్ లంతా కాంగ్రెస్ పార్టీలో చేరడం గమనార్హం. అయితే అలాంటి క్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం తమకే దక్కుతుందా? అనే సంశయం నెలకొంది. 16 స్థానాలున్నా బిఆర్ఎస్, 5 స్థానాలు ఉన్న బీజేపీ తో పాటు కాంగ్రెస్ 1 స్థానం గతంలో దక్కించుకున్నాయి. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో రెండో స్థానాన్ని దక్కించుకున్న బిఆర్ఎస్ పార్టీ గతంలో లాగే పరకాల పురపాలక చైర్మన్ పదవిని కైవసం చేసుకోవాలని తిరిగి పార్టీకి పునర్ వైభవం తీసుకురావాలని వ్యూహకల్పన రూపొందిస్తుంది. ఇదిలా ఉండగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సైతం పార్టీ గత పూర్వ వైభవాన్ని తిరిగి పునస్థాపించాలని ఆశ పడుతోంది. కాగా ప్రస్తుత పురపాలక పోరులో నూతన అభ్యర్థులు సైతం వస్తుండడం, వారంతా హేమాహేమీలే అని ఈ క్రమంలో పోరు రసవత్తరంగా ఉంటుందని పలువురు చర్చించుకుంటున్నారు.

## కేసీఆర్ కి సిట్ నోటీసులు రాజకీయ కక్ష సాధింపు చర్యనే



**ఫిబ్రవరి 01, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్ :**

తెలంగాణను కొట్లాడి సాధించిన నేతపై కుట్రపూరితంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ప్రజల్లో కేసీఆర్ ని పలచన చేసేందుకే కుంచిత మనసుతో ఈ ప్రభుత్వం నోటీసులు, కమిషన్లు , సిట్‌ల పేరిట వేధింపులకు గురి చేస్తోంది, ఎన్ని కేసులు, నోటీసులు, సిట్‌లు, ఎన్ని వేసినా ప్రజల తరపున కేసీఆర్ సైన్యంమైన మేము పోరాడుతాం అని అన్నారు. ఈ సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం నుంచి నక్కలగుట్ట అదాలత్ అంబేద్కర్ సర్కిల్ పబ్లిక్ గార్డెన్ హనుమకొండ చౌరస్తా ములుగు రోడ్ ఎంజీఎం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంజీఎం సర్కిల్ లో ప్రభుత్వ, రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కాగా ధర్నా లో పోలీసులు బీఆర్ఎస్ శ్రేణుల మధ్య జరిగిన తోపులాటలో దాస్యం వినయ్ భాస్కర్ గారు గాయపడ్డారు. ధర్నా అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ ని, గులాబీ శ్రేణులను అరెస్ట్ చేసి మట్టెవాడ పోలీసు స్టేషన్ కు తరలించారు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ తల్లి కన్నీటి గోస తీర్చిన అపర భగీరథుడు కేసీఆర్ గారు. ఈ తెలంగాణ నేల కోసం ప్రాణాలకు తెగించిన వీరుడు కేసీఆర్. గాంధీజీ, అంబేద్కర్ ఆశయాల బాటలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన పరిపాలనాధక్షుడు కేసీఆర్. నోటీసులు, కమిషన్లు, కేసులు, కుట్రలు ఎన్ని చేసినా ఆయన చిటికెన వేలుకు ఉన్న వెంట్రుకతో సమానం సిట్‌లు కేసులు, కమిషన్లు ఎదుర్కొంటాం, పోరాడుతాం, ప్రజల పక్షాన నిలబడతాం, మీ తాటాకు చప్పుళ్లకు, ఉడత ఊపులకు కేసీఆర్ గారు భయపడరు. సిట్ అధికారులు వ్యవహరించిన తీరు చట్టాలకి వ్యతిరేకం.. సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కిన సీట్ అధికారుల తీరు.. సిట్ అధికారులకి నోటీసు ఇచ్చే అధికారమే లేదు..నా రాజ్యాంగ హక్కులను కాలరాయడమే, కేసీఆర్ కీర్తిని దిగజార్చాలనే కుట్రలో భాగమే సిట్ నోటీసులు. తెలంగాణ తెచ్చిన ధీరుడికి కేసులు, కొట్లాట, కోర్టులు కొత్తకాదు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడిన వీరుడు కేసీఆర్. ఈ కాంగ్రెస్ నేతల సిట్, బొట్‌లకు భయపడబోరు, కేసీఆర్ కి మొన్న రెండు సార్లు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం, చట్టాలకు అతిక్రమించి ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి గ్రామ స్థాయిలో వచ్చిన ఆదరణ, పంచాయతీ ఎన్నికల్లో గులాబీ శ్రేణులు చూపిన తెగువకు భయపడి మున్సిపల్ ఎన్నిక ల సమయంలో కావాలనే నోటీసులు ఇచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది. రేవంత్, కాంగ్రెస్ సర్కారు సి ఆర్ పి సి 160 నోటీసులను వ్యక్తిగతంగా అందజేయాలి, కానీ కాంగ్రెస్ సర్కారు కావాలనే చట్టాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. కావాలని కేసీఆర్ స్థాయి తగ్గించే కుట్రలో భాగమే ఈ నోటీసులు, కేసులు , విచారణలు, ఈ వేధింపులు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా ప్రజా క్షేత్రంలో తిప్పికొడతాం, రాష్ట్రంలోని మెజార్టీ మున్సిపాలిటీలు బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుంది.420 హామీలు, 6 గ్యారంటీలు అమలు చేయడం చేతకాక ప్రజల తరపున ప్రతిపక్ష పార్టీ నేతలను కేసుల పేరుతో విచారణ పేరుతో వేధిస్తోంది.ఇప్పటికే ప్రజల్లో కాంగ్రెస్ వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. అన్ని ఎగవేతలు, కూల్చివేతలు, కోతలు తప్ప ఈ రెండేళ్ల కాంగ్రెస్ చేసిన ఒక్క మంచి పని లేదు, కెసిఆర్ ని తిరిగి ముఖ్యమంత్రి చేసి తీరుతాం.

## కాంగ్రెస్ పాలనపై విరక్తితో బిఆర్ఎస్‌లో చేరికలు

**పరకాల ఫిబ్రవరి 1 (ప్రభాత వార్త)**

పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు, 18వ వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ విధానాలు, పాలనపై పూర్తిగా విరక్తి చెంది కాంగ్రెస్‌కు రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలనకు, నాయకత్వ వైఫల్యాలకు విసిగి ప్రజలు ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడుతున్నారని, పరకాల మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు రోజురోజుకు ఆదరణ కోల్పోతోందని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలే నేటికీ ప్రజలకు గుర్తున్నాయని, అందుకే గులాబీ జెండా వైపు ప్రజలు ఆకర్షితులవుతున్నారని అన్నారు.ఈ చేరికలతో పరకాల మున్సిపాలిటీలో బిఆర్ఎస్ మరింత బలపడిందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదని చల్లా ధర్మారెడ్డి గారు హెచ్చరించారు. ప్రజల పక్షాన నిలబడే బిఆర్ఎస్ పార్టీకి చేరిన ప్రతి కార్యకర్తకు పూర్తి స్థాయిలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు.పార్టీలో చేరిన వారిలో ఒకటవ వార్డు నుండి దుబాసి రవీందర్,మధు మధు,స్వరూప, ఒంటేరు జంపయ్య,సాగర్,రాజకుమార్,బొచ్చు వినయ్, పైండ్ల రవి,శంకర్, పున్నం సంపత్,నాగరాజు,వైనాల సురేష్, 18వ వార్డు నుండి యూత్ నాయకులు ఏం సృజన్ కుమార్, ఏ శివ తేజ,రవి చందర్,రాజు,సాయి,భాను,చంటి, విక్కి లతో పాటు పలువురు చేరారు.ఈ కార్యక్రమంలో అబ్బుర్వర్,రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిపెల్లి వాసుదేవ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 20262027 కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక,కార్పోరేట్ అనుకూల బడ్జెట్

**ఫి ్రబవరి 01, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:202627 సంవత్సరానికి గాను ఆదివారం పార్లమెంటు లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేద, మధ్యతరగతి ప్రజా వ్యతిరేక కార్పోరేట్ సంపన్న వర్గాల బడ్జెట్ అని ఈ బడ్జెట్ ను సవరించాలని కోరుతూ ఫిబ్రవరి 2 వ తేదీన ఎక్కడిక్కడ నిరసన ఆందోళన కార్యక్రమాలు చేయాలని పార్టీ శ్రేణులకు,ప్రజలకు యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్ తప్పుడు విధానాలను ఎండగడుతూ ప్రెస్ నోట్ రిలీజ్ చేస్తూ స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. ఆదివారం పార్లమెంటు లో కేంద్ర ఆర్థిక మంత్రి 53.5 లక్షల కోట్ల బడ్జెట్ లో విద్య, వైద్య, సామాజిక, అభివృద్ధి రంగాలకు 5 లక్షల కోట్ల బడ్జెట్ నిధులు కెటాయిస్తె కేవలం కేంద్ర రక్షణ, హోం శాఖకు 8 లక్షల 50 వేల 319 కోట్ల బడ్జెట్ కెటాయింపు లు ఉండటం లో ఏ శాస్త్రీయ పద్ధతుల్లో ఈ బడ్జెట్ కెటాయింపు జరిగిందో చెప్పాలి అని అన్నారు. హైదరాబాద్ నుంచి 3 హై స్పీడ్ రైలు కారిడార్ ల నిర్మాణం చేపట్టినట్లు బడ్జెట్ లో ప్రకటించిన తీరు రానున్న కాలంలో హైదరాబాద్ పై కేంద్ర పాలకుల కుట్ర స్పష్టం గా కనబడుతోంది అని.రాష్ట్ర విభజన హామీలకు ఏలాంటి కెటాయింపు లు బడ్జెట్ లో లేక పోవటం తెలంగాణ పై కేంద్ర ప్రభుత్వ సవతి తల్లి ప్రేమ స్పష్టంగా కనపడుతుంది అని ఇంత విశాల దేశం లో వ్యవసాయ రంగానికి కెటాయింపు లు 1 కోటి 62 లక్షల 671 వేల కోట్లు ఏ రకంగా వ్యవసాయ రంగం అభివృద్ధికి తోడ్పడుతుంది అని అన్నారు. బ్యాంకు అప్పులు, పన్నులు ఎగవేతకు పాల్పడే వారికి శిక్షలు తగ్గించడం, అప్పులు మాఫి చేసే విధంగా చూస్తాం అని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి ప్రకటన దొంగలకు దేశాన్ని అప్పచెప్పినట్లుగా ఉంది అని , త్వరలో జరిగే ఎడు ఎనిమిది రాష్ట్రాల ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు బడ్జెట్ కెటాయింపులు భారీ గా ఉన్న మిగిలిన రాష్ట్రాలకు మొండి చేయి చూపుతుంది అని దీనికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 2 వ తేదీన బడ్జెట్ ప్రతులను దగ్ధం చేస్తూ నిరసన ఆందోళనలు చేపట్టాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు నిచ్చారు.

# రాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుంది

**సిట్ విచారణ పేరుతో**

**రాజకీయంగా బురుదజల్లే ప్రయత్నం**

**కేసిఆర్ కోసం తూర్పు లో**

**బిఆర్ఎస్ శ్రేణుల నిరసన**

**మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



వరంగల్ సిటి ఫిబ్రవరి1 ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమ సారథి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సిట్ విచారణ పేరుతో జరుగుతున్న రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా వరంగల్ తూర్పు లో బిఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు వరంగల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడారు. రాజకీయంగా కేసిఆర్ ను ఎదుర్కోలేక సిట్ పేరు తో రాష్ట్ర ప్రభుత్వం బురుద చల్లె ప్రయత్నం చేస్తుందని అన్నారు. పాలన చేతకాని రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష య సాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు. తెలంగాణను సాధించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన కేసీఆర్ పై రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి రేవంత్ రెడ్డి ఆడుతున్న డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమే కేసీఆర్ పై సిట్ విచారణ అంటూ నన్నపునేని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ అనే ఒక లొట్టపీసు కేసును అడ్డుపెట్టుకుని, ప్రజాస్వామ్యాన్ని పాతర వేస్తూ కేసీఆర్ ప్రతిష్టను దిగజార్చడానికి కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టడం తో వరంగల్ చౌరస్తా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అనంతరం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ను, బిఆర్ఎస్ నాయకులను పోలీసులు బలవంతంగా అక్రమ అరెస్ట్ చేసి ఇంతెజార్ గంజ్ పోలీస్ స్టేషన్ కు తరలించడం తో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ , కొండా సురేఖ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. తక్షణమే మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తో పాటు అరెస్టు చేసిన వారందరిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# వరంగల్ వార్త

## చలమల్ల గోపాల్ రెడ్డి కుటుంబానికి ఆర్థిక సహాయంఎం సిపిఐ(యు)

గీసుగొండ ప్రభాతవార్త.



చలమల్ల గోపాల్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం విధితమే. కామ్రేడ్ గోపాల్ రెడ్డి గీసుగొండ మండలం ఓంకార్ నగర్ కాలనీ ఎం సి పి ఐ (యు) గ్రామ సహాయ కార్యదర్శిగా గత నాలుగు సంవత్సరాల నుండి అన్ని కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారు. వారు మన నుండి దూరమైనప్పటికీ జ్ఞాపకాలు మాత్రం మరిచిపోలేనివి. వీరి స్వగ్రామం కొత్తగూడెం మండలంలోని కోనాపురం. వీరి కుటుంబానికి ఎం సిపిఐ (యు) గీసుగొండ మండల కమిటీ ప్రగాఢ సానుభూతిని తెలిపి , వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాప సానుభూతిని తెలియజేసింది. అదేవిధంగా వారి కుటుంబానికి ఓంకార్ నగర్ కాలనీ తరఫున "10 వేల రూపాయలు"ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అలాగే ఆ కుటుంబానికి ఎం సి పి ఐ (యు )పార్టీ ఎల్లవేళలా అండదండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి, వర్గ సభ్యులు, మహబూబాద్ జిల్లా ఇన్చార్జి గోన కుమారస్వామి ,రాష్ట్ర కమిటీ సభ్యులు ,కనకం సంధ్య, కొత్తగూడెం మండల కార్యదర్శి మరాఠీ నర్సింహారెడ్డి, గీసుగొండ మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్ కమిటీ సభ్యులు కుల్చేరి సుధాకర్ ,పెండ్యాల మల్లయ్య ,ఖలీల్ ,కలవచర్ల రాజమోళి ,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టు కింద పల్లెలో క్రీడా జోష్

**యువతకు క్రీడా సామాగ్రి పంపిణీ,**

**సర్పంచ్ చేతుల మీదుగా క్రికెట్ ప్రారంభం**

గీసుగొండ: ప్రభాతవార్త



యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసి ఆరోగ్యకరమైన జీవనశైలికి దారితీయాలనే లక్ష్యంతో రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గట్టు కింద పల్లెలో క్రీడా ఉత్సాహం నెలకొంది. గ్రామ సర్పంచ్ రడం భరత్ యువకులకు క్రికెట్ ఆటకు అవసరమైన క్రీడా సామాగ్రిని పంపిణీ చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా రాంపూర్, గట్టు కింద పల్లె యువకులు కలిసి స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌ను ఉత్సాహంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ రడం భరత్ స్వయంగా బ్యాట్ పట్టి బంతిని కొట్టి ఆటను ప్రారంభించి, యువతతో కలిసి క్రీడలో పాల్గొని వారిలో ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ రడం శ్రీధర్, గ్రామ ఉపసర్పంచ్ పులి సూరయ్య, మాజీ వార్డు మెంబర్ దర్శనాల రాజు, గీసుకొండ మండల కాంగ్రెస్ యువజన నాయకులు మంద అనిల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున హాజరై క్రీడల ద్వారా గ్రామాభివృద్ధి సాధ్యమని చాటిచెప్పారు. యువతను మత్తు పదార్థాలు, చెడు అలవాట్ల నుంచి దూరం పెట్టి క్రీడలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం వైపు నడిపించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. "యువత బలంగా ఉంటేనే గ్రామం – రాష్ట్రం బలంగా ఉంటుంది" అనే సందేశాన్ని ఈ క్రీడా వేడుక స్పష్టంగా వెల్లడించింది.

## లక్ష్మీనర్సింహస్వామి వారికి కల్యాణ పట్టు వస్త్రాల సమర్పణ

గీసుగొండ: ప్రభాతవార్త



గీసుగొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల సందర్భంగా గ్రామస్తుల విరాళాలతో స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిమ్స్ అనుసంధాన అధికారి డాక్టర్ మార్త రమేష్ స్వామివారికి శాశ్వత కళ్యాణ పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ వేడుకల్లో వంశపారంపర్య దేవాలయ ప్రధాన అర్చకులు తిరుమల పురుషోత్తమ చారి, సతీష్ చారి, రాజు చారి, దేవాలయ కమిటీ అధ్యక్షులు బొమ్మినేని నారాయణరెడ్డి, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిట్ నోటీసులపై బీఆర్ఎస్ ఆగ్రహ జ్వాల

**కేసీఆర్‌కు మద్దతుగా గీసుగొండలో ధర్నా**

**పోలీసుల జోక్యంతో భగ్నం**

గీసుగొండ: ప్రభాతవార్త



రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ ఉద్యమ సాధకుడు కేసీఆర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ సిట్ నోటీసులు జారీ చేసిందని నిరసిస్తూ గీసుగొండ మండలంలోని కొనాయమాకుల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. వరంగల్–నర్సంపేట ప్రధాన రహదారిపై నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. మండల పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో నాయకులు, యువజన కార్యకర్తలు హాజరయ్యారు. కేసీఆర్‌పై అక్రమ కేసులు పెట్టడం, సిట్ నోటీసులు ఇవ్వడం పూర్తిగా రాజకీయ కక్షేనని నాయకులు మండిపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కేసీఆర్‌ను చేసుకుందని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలను భయపెట్టేందుకు తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో ఆందోళన కొనసాగించారు. అయితే ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందనే కారణంతో గీసుగొండ సీఐ డి. విశ్వేశ్వర్ సిబ్బందితో చేరుకుని ధర్నాను భగ్నం చేసి కార్యకర్తలను చెదరగొట్టారు. పోలీసుల జోక్యంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## కొమ్మాల దేవస్థాన ఈవో విధుల నుండి తొలగింపు

గీసుగొండ ప్రభాతవార్త .



కొమ్మాల దేవస్థానం ఈవో అద్దంకి నాగేశ్వరరావు కు అదనపు బాధ్యతలు కల్పించగా, చేపట్టి నిర్వహిస్తున్న క్రమము లో దేవస్థాన ఆదాయ, వ్యయాలు దేవాదాయ శాఖకు చూపెట్టే విషయంలో కచ్చితంగా లేవనే దృష్టితో శాఖ కమిషనర్ వారిని తొలగించి పి .ప్రసాద్ కు చార్జి ఇచ్చినట్లు శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు .ఈవోను బాధ్యతల నుండి తొలగించినప్పటికీ నరసింహస్వామి ఉండి లెక్కలను దేవస్థాన కమిటీకి మండల ప్రజలకు కచ్చితంగా చూపెట్టాల్సిన బాధ్యత ఉంది. ఆ ప్రాంత ప్రజలు వేచి చూస్తున్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ కలెక్టరేట్ ప్రభాతవార్త : 1 ఫిబ్రవరి

వరంగల్ కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారనేడోక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ వెల్లడించారు.

## ఎలుకుర్తి హవేలీలో ఘనంగా మడేలేశ్వర స్వామి జయంతి

గీసుగొండ ప్రభాతవార్త



ఎలుకుర్తి( హవేలీ) గ్రామం లోని దత్తాత్రేయ రజక సంఘం ఆలయ ప్రాంగణంలో రజకుల కులదైవం శ్రీ మడేలేశ్వర స్వామి జయంతి వేడుకలను ఆదివారం కుల సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి చిత్రపటానికి పూలమాలలు అర్పించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు నివాళులర్పిస్తూ ప్రార్థనలు చేశారు. కుల పెద్దలు మాట్లాడుతూ స్వామి ఆశీస్సులతో సమాజం అభివృద్ధి చెందాలని, కుల బాంధవులందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వేడుకల్లో కులపెద్దమనుషులు, గుడి పెద్దలు, చిట్టి కుల ప్రతినిధులు, రజక సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ముగిసింది.

# అవినీతి ముసుగులో బీఆర్ఎస్ నేతలు..!!

- బీఆర్ఎస్ నాటకంలో నిరసనలు ఓ భాగం..!
- ప్రజలను తప్పుదారిపట్టిస్తున్న పల్లా
- డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



అవినీతి ముసుగులో కూరుకపోయిన బీఆర్ఎస్ నేతలపై సిట్ విచారణను రాజకీయ వేధింపులుగా చిత్రీకరించడం బీఆర్ఎస్ నాటకంలో ఓ భాగం అని డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ ఆరోపించారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ పాలనలో జరిగిన అనేక అక్రమాలు, అవినీతి ఆరోపణలపై విచారణ జరగడం సహజ ప్రక్రియ అని, చట్టం ముందు ఎవరైనా సమానమేనని స్పష్టం చేశారు. చట్టపరమైన సిట్ విచారణలను రాజకీయ వేధింపులుగా చూపిస్తూ ప్రజలను తప్పుదారి పట్టించి వారిని మభ్యపెట్టే ప్రయత్నం బీఆర్ఎస్ పార్టీ చేస్తుందని విమర్శించారు.

**- బీఆర్ఎస్ నాటకంలో నిరసనలు ఒభాగం..!**

పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి వేలకోట్ల రూపాయల అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులు ఇప్పుడు విచారణల భయంతో నిరసనల పేరుతో రోడ్డెక్కుతున్నారని ధన్వంతి పేర్కొన్నారు. ప్రజాసమస్యలపై ఒక్క మాటకూడా మాట్లాడని వారు తమపై కేసులు వస్తేనే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని చెప్పడం హాస్యాస్పదమన్నారు.

**- ప్రజలను తప్పుదారిపట్టిస్తున్న పల్లా..:**

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కూడా వాస్తవాలను పక్కనపెట్టి భావోద్వేగ రాజకీయాలు చేయడం దురదృష్టకరమని ధన్వంతి విమర్శించారు. సిట్ విచారణలు కోర్టు పర్యవేక్షణలో చట్టపరంగా జరుగుతున్నాయని తెలిసినా ప్రజల్లో భయాందోళనలు సృష్టించేలా మాట్లాడటం బాధ్యతారాహిత్యమన్నారు.

**- పారదర్శకతకు కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం..:**

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేస్తూ పారదర్శక పాలన అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని, గత ప్రభుత్వ కాలంలో జరిగిన ప్రతీ అంశం చట్టపరంగా పరిశీలించబడుతుందన్నారు. నేరం చేయని వారికి భయం అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలను మానుకొని ప్రజాసమస్యలపై నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని ఆమె సూచించారు.

# సమిష్టి నిర్ణయం మేరకే సీట్లకేటాయింపు

- గెలుపు దిశగా ఆలోచించి నిర్ణయం
- 21వార్డులు ప్రకటన.. సీపీఎం-3, సీపీఐ-1 కేటాయింపు
- మిగతా ఐదుస్థానాలపై మరోసారి సర్వే
- ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ మున్సిపల్ ఎన్నికల్లో ఎవరికి టికెట్ ఇస్తే గెలుపుదిశగా పోతుందో ఆ దిశగా సమిష్టి నిర్ణయంతో మాత్రమే ఆలోచించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలోని కొమ్మూరి నివాసంలో ఆదివారం డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణనాయక్ లతో కలిసి భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జనగామ పట్టణంలో 30వార్డులకు గాను 21వార్డులు ప్రకటించామని, ఇందులో సీపీఎం పార్టీకి -3, సీపీఐ పార్టీకి -ఒకస్థానం కేటాయించగా, మిగతా ఐదుస్థానాలపై మరోసారి సర్వే నిర్వహించి ఎంపిక చేయాల్సి ఉందన్నారు. ఎవరికి టికెట్ ఇస్తే గెలుపు దిశగా పోతుందని నిర్ణయం మేరకు అందరి సమిష్టితోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. టికెట్ ఆశించడం తప్పుకాదని, పార్టీ గెలుపుదిశగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటుందన్నారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఎన్నిక ఎలా జరిగిందో చూశామని, 25వేల దొంగ ఓట్లు, డబ్బులు, జిమ్మిక్కులు చేసి ప్రస్తుత ఎమ్మెల్యే గెలిచారన్నారు. పార్టీకి అందరూ సమానమేనని, పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్నారని, ఎవరూకూడా నిరాశ చెందవద్దని, రెబల్ అభ్యర్థులు విత్‌డ్రా చేసుకుని పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పనిచేయాలని కోరారు. విత్ డ్రా చేసుకున్న వారి భవిష్యత్‌లో మంచిగా చూసుకుంటామని ఈసందర్భంగా హామీ ఇస్తున్నామన్నారు. ప్రతీ అభ్యర్థితో ఒక్కొక్కరిగా మాట్లాడామని, అందరం కలిసి ఒక కుటుంబంలా పనిచేసి వారిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఇక కేసీఆర్‌కు సిట్ నోటీలపు నిరసనలు విడ్డూరంగా ఉన్నాయని, కేసీఆర్‌కు సంబంధం, అనుమతులు లేకుండానే ఫోన్‌ట్యాపింగ్ మిషన్లు తెప్పించారా అని ప్రశ్నించారు. సొంత అల్లుడి ఫోన్ ట్యాపింగ్ చేసిందని సొంత బిడ్డనే చెబుతుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిసి ఐబీ కార్యాలయంలో ఆధారాలు లేకుండా చేశారని, చివరి నిముషంలోకూడా అధికారం దుర్వినియోగం చేశారన్నారు. కేసీఆర్ కుటుంబానికి ఆత్మగౌరవం అనేది లేదని, గద్దర్‌ను ఇంటిగేటు దగ్గర నిలిపినప్పుడు, కోదండరామ్‌ను జైలులో పెట్టినప్పుడు ఆత్మగౌరవం గుర్తుకురాలేదా అన్నారు. ఏ పార్టీ పదవి అవసరం లేదని కొడుకు, బిడ్డ ఇద్దరూ అమెరికాలో ఉంటారని చెప్పి దౌర్జన్యంగా సీఎం గద్దెనెక్కారని విమర్శించారు. సిట్ నోటీసులను రాజకీయంచేసి సెంటిమెంట్‌తో మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తుందన్నారు. ఫోన్‌ట్యాపింగ్‌తో జీవితాంతం అధికారంలో ఉండాలని చూశారని, ఈ డ్రామారావు, అగ్గిపెట్టెరావు మాటలు పట్టించుకోవద్దని, అలాగే స్థానిక ఎమ్మెల్యే కోవర్టు ఆపరేషన్ చేద్దామని రెడీ అయ్యారని, డబ్బులు ఉన్నాయని కోవర్టు ఆపరేషన్ చేస్తాడని ఎవరూ ఆ మాయలో పడి పార్టీకి అన్యాయం చేయవద్దన్నారు. సమావేశంలో మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, టీపీసీసీ నాయకులు డా.లక్ష్మీనారాయణ నాయక్, కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గంగం నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, సీపీఐ మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి, వంగాల మల్లారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సార్వత్రిక విద్యకు దూరంగా బడ్జెట్ కేటాయింపులు

*జనగామ టౌన్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :*

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు సార్వత్రిక విద్యాసాధన లక్ష్యానికి దూరంగా ఉన్నాయని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర్ రావు అన్నారు. గత సంవత్సరం 1,28,650 కోట్లు కెటాయించగా ఈ సంవత్సరం 1,39,289 కోట్లు కేటాయించారన్నారు. అంకెల్లో స్వల్ప పెరుగుదల ఉన్నప్పటికీ మొత్తం బడ్జెట్ దామాషాలో తక్కువగానే ఉంటుందని, పెరిగిన ధరలతో పోలిస్తే మధ్యాహ్నం భోజనం, సమగ్ర శిక్షకు కెటాయించిన బడ్జెట్ ఏమాత్రం సరిపోదన్నారు. జాతీయ విద్యాకమీషన్ సిఫారసు చేసిన విధంగా బడ్జెట్లో 10శాతం, జిడిపిలో 6శాతం కేటాయింపులకు అందనంత దూరంలో ప్రస్తుత కేటాయింపులు ఉన్నాయన్నారు. పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు, సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయడానికి వీలుగా బడ్జెట్ కేటాయింపులు పెంచాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసిందన్నారు. ఉద్యోగులకు దక్కని ఊరట కేంద్ర బడ్జెట్ లో ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి పెరుగుతుందని ఆశించిన ఉద్యోగులకు ఊరట లభించలేదని తెలిపారు.



గత సంవత్సరం తీసుకువచ్చిన ఆదాయపన్ను చట్టం ప్రకారమే పన్ను స్లాబులు ఉంటాయని ప్రకటించటం అన్యాయం అన్నారు. గత 12 సంవత్సరాలుగా ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి పెంచలేదని, సేవింగ్స్ మొత్తాలపై రిబేటును పెంచలేదని, పాత విధానాన్ని కొనసాగిస్తూ, కొత్త విధానాన్ని ప్రోత్సహించడానికే కేంద్ర ప్రభుత్వం మొగ్గు చూపుతోందని టిఎస్ యుటిఎఫ్ పక్షాన అభిప్రాయపడుతున్నామని తెలిపారు.




# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



కలెక్టరేట్‌లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దుచేసినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ వెల్లడించారు.

# మహాకుంభాభిషేక మహోత్సవంలో రుద్రాభిషేకం.. హోమం

*జనగామ కల్చరల్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :*

శ్రీ రామలింగేశ్వర స్వామి వారి పుష్కర ప్రయుక్త మహా కుంభాభిషేక మహోత్సవము సందర్భంగా రెండో రోజు ఆదివారం దేవాలయంలో





ఉదయం ప్రత్యేక పూజ కార్యక్రమంతో పాటు "శత రుద్రాభిషేకము", "హోమం", అన్న ప్రసాద వితరణ చేశారు. అలాగే సాయంత్రము వేద పారాయణం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ అప్పయ్య శాస్త్రి, దేవస్థానం చైర్మన్ రామిని రాజేశ్వర్, ఉపాధ్యక్షులు మహంకాళి హరిశ్చంద గుప్తా, ప్రధాన కార్యదర్శి కోకల మల్లేశం, కోశాధికారి అయిత శ్రీనివాసులు, సభ్యులు అల్లాడి ప్రభాకర్, పుల్లూరి శ్రీనివాస్, నాళ్ల మధు, అల్లాడి మహేశ్వర్, పెద్ది శ్రీనివాస్, ద్వారక దాస్ బజాజ్, బాలా చారి, మారం శ్రీనివాస్, వంగపల్లి ప్రభాకర్, దారం సోమయ్య, బెల్లిదే శ్రీధర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

*రఘునాథపల్లి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :*

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రఘునాథపల్లి మండలంలోని మండలగూడెం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2007-08 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిన్ననాడు చేసిన గత స్మృతులను గుర్తుచేసుకున్నారు. అనంతరం వారికి విద్యాభ్యాసం చేసిన గురువులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాసర్ల పరశురాములు, చిదురాల నాగరాజ్యం, చిదురాల రమేష్, గుజ్జుల అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.



# నోటీసుల పేరుతో ఇబ్బందులు పెడితే ఊరుకోం

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్**

**రేగొండలో బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా, రాస్తారోకో**

**రేగొండ ఫిబ్రవరి 01 ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర్ ను నోటీసుల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ అన్నారు. ఆదివారం రేగొండ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ సమీపంలో పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని



చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అంకం రాజేందర్ మాట్లాడుతూ నోటీసుల పేరుతో ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక, నోటీసుల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. ఆధారాలు లేని ఫోనీ టాపింగ్ కేసులో విచారణ పేరుతో డ్రామాలు చేస్తున్నారని, రేవంత్ దుర్మార్గపు పాలనకు ప్రజలే అడ్డుకట్ట వేస్తారని అన్నారు. కెసిఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడం అంటే తెలంగాణ నేలను అవమానించటమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమంలో ఎన్నో కేసులు ఎదుర్కొన్నాం, ఎన్నో నిర్బంధలు ఎదుర్కొన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కొలెపాక బిక్షపతి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, జిల్లా నాయకులు హింగే మహేందర్, గోపి బిక్షపతి, కరుణాకర్ రెడ్డి, ప్రశాంత రావు, ఎండి రహీం, బండి రమేష్, గంజి రజనీకాంత్, బండి భద్రయ్య, ముద్దమల్ల సమ్మయ్య, బానోతు బిఖ్యానాయక్, జమలాపురం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## తాటి చెట్టు మీద నుండి పడి గీతా కార్మికుడికి గాయాలు

**చిట్యాల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**



ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి పడి గీత కార్మికుడు గాజర్ల సమ్మయ్య కు తీవ్ర గాయాలయ్యాయి. మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు గాజర్ల సమ్మయ్య తన వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు మాకు చారి కిందపడ్డాడు. గమనించిన గీతా కార్మికులు సమ్మయ్యను స్థానిక సివిల్ ఆస్పత్రిలకి తరలించారు. అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం పరకాల లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. ఈ సంఘటనలో సమ్మయ్యకు రెండు ఒక్కటెముకలు విరిగి, తలకు తీవ్ర గాయాలు అయినట్లు బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపారు. తాటి చెట్టు నుండి పది తీవ్ర గాయాలైన సమ్మయ్యకు ఎక్సైజ్ శాఖ అధికారులు ఆర్థిక సహాయం అందించాలని గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల రాజు, జనరల్ సెక్రెటరీ బుర్ర శ్రీధర్ గౌడ్, కమిటీ సభ్యులు గుర్రపు రాజు, బుర్ర నరేష్, ఆముదాల పల్లి శ్రీనివాస్ గౌడ్, రాజ్ కుమార్, సమ్మయ్య, కట్ట గాని నవీన్, బుర్ర రఘు, ఉయ్యాల రమేష్ లు కోరారు.

## రాజకీయ కక్షతోనే సీట్ విచారణ

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్**

**చిట్యాల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**



ఫోన్ క్యాంపింగ్ సాకుతో రాజకీయ కక్షతోనే సీఎం రేవంత్ రెడ్డి మాజీ సీఎం కెసిఆర్ పై సీట్ దర్యాప్తు కు పాల్పడుతున్నట్లు బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆరోపించారు. మాజీ సీఎం కెసిఆర్ పై సీట్ దర్యాప్తుడు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో బి ఆర్ఎస్ శ్రేణులు ధర్నా రాస్తారోకో చేపట్టారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు విఫల యత్నం చేశారు. పోలీసులు అడ్డుకొని దిష్టిబొమ్మను అడ్డుకునే యజ్ఞం చేశారు. మండల కేంద్రంతోపాటు దూతుపల్లి, జడల్ పేట, నైన్ పాక, బావు సింగ్ పల్లి, రామచంద్రపురం గ్రామాలలో నిరసన కార్యక్రమాలను చేపట్టి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాయకులు నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మాజీ సీఎం కేసీఆర్ ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ పై దురుద్దేశంతో ఫోన్ ట్యాంపింగ్ కు పాల్పడినట్లు అభియోగాలు మోపి సీట్ విచారణకు పిలవడం అవివేకమని దుయ్యబట్టారు. నిరాధారమైన ఆరోపణలు చేయడం సరైంది కాదని మండిపడ్డారు. భేషరతుగా మాజీ సీఎం కేసీఆర్ పై చేస్తున్న సీట్ దర్యాప్తును నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు పిట్ట సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శులు రవీందర్రావు, ఏరుకొండ రాజేందర్, మండల యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, సర్పంచులు కొడారి ఒదెలు, జన్నె సురేష్, రాజె హేమలత అశోక్ , మాజీ సర్పంచ్ నారాయణరావు, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ జంబల తిరుపతి, నాయకులు పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, చిలుముల రమణాచారి, మేడిపల్లి శ్రీనివాస్, కంచర్ల కుమారస్వామి, జెట్టి కుమార్, కోడెల నరసింహారావు, బోళ్ల చందు, గుండా సురేష్, పుల్ల సుమన్, కోడెల రాజమల్లు, మూసాపురి రవి, ముడతల పల్లి రాజు, కాట్రేవుల కుమార్, భోగము నరసయ్య, బొమ్మ శరత్, సాదరాజు, పార్లపల్లి భద్రయ్య, చేరాల సదానందం, సాదల మల్లయ్య, చాడ ఆనంద్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పై రాజకీయ వేధింపులు మానుకోవాలి

**టేకుమట్లలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**

**బిఆర్ఎస్ నాయకుల అరెస్టు**

**టేకుమట్ల ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై రాజకీయ వేధింపులు మానుకోవాలని, రాజకీయ వేధింపులతో మనోవేదనకు గురి చేయడం సరికాదని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో ఆదివారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేసి, మండల కేంద్రంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అమలుకు నోచని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను విస్మరించిందని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం తెచ్చిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై అక్రమ కేసులు పెట్టడం సరైనది కాదని వారు మండిపడ్డారు. అక్రమ కేసులు పెట్టి రాజకీయంగా వేధించడం సరైనది కాదని, సిట్ విచారణ పేరుతో వేధింపులు గురి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని వారన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ నాయకులందరినీ టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, మాజీ ఎంపీపీ బండెల స్నేహలత నరేష్, బిఆర్ఎస్ మండల నాయకులు గువ్వాడి లక్ష్మణ్, కొండ్ర ఓదేలు, గజ్జి రమేష్, నల్లబెల్లి రవీందర్, బొడ్డు సదానందం, మారం లింగారెడ్డి, అభిరాజు, మారేపల్లి కొమురయ్య, వరదాచారి, టేకుమట్ల సర్పంచ్ మాట్ల శ్రీనివాస్, టేకుమట్ల మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే కేసీఆర్‌కు నోటీసులు

**బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు**

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 01, ప్రభాత వార్త:**



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీచేయడం రాజకీయ కక్షే అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు అన్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మొగుళ్లపల్లి మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి వైఖరికి నిరసనగా. నల్ల బ్యాడ్జీలను ధరించి బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదించారు. మాజీ జెడ్పిటిసి పర్లపల్లి గ్రామ సర్పంచ్ జోరుక సదయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ సర్పంచులు నరహరి వెంకట్ రెడ్డి, అరెల్లి రమేష్, నైనా కంటి ప్రభాకర్ రెడ్డి, మరియు మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## చండీయాగం లో పాల్గొన్న జిఎం దంపతులు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**



భూపాలపల్లి మంజునగర్ బంగ్లాస్ ఏరియా లో గల లలిత త్రిపుర దేవి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సదానంద చారి ఆధ్వర్యంలో నిర్వహించిన చండీ యాగం మహోత్సవంలో సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. జిఎం దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి హోమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, చండీ యాగం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి శాంతి, ఐక్యత మరియు ధార్మిక చైతన్యాన్ని అందిస్తాయని తెలిపారు. సింగరేణి కార్మికులు సంస్థ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం, వారి కుటుంబాల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా కార్మికులు సురక్షి తంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సంస్థకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో డీజీఎం క్వాలిటీ కృష్ణ ప్రసాద్ హైమావతి దంపతులు, ప్రవీణ్ కుమార్ అనూష దంపతులు, శ్రీనివాస్ మల్లీశ్వరి దంపతులు, నర్సింగరావు పద్మ దంపతులు, పెద్ద సంఖ్యలో భక్తులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కేటీకే ఐదవ గనిలో భద్రత పూజ

**భూపాలపల్లి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోనికేటీకే-5 గనిలో భద్రతా పూజ ఆదివారం నిర్వహించారు. ఇటీవల కేటీకే-5 గనిలో చోటు చేసుకున్న అగ్నిప్రమాదం, ఉత్పత్తి తగ్గుదల నేపథ్యంలో, గని భద్రతను మరింత పటిష్టం చేయడం, కార్మికుల్లో ధైర్యం, ఆత్మ విశ్వాసం పెంపొందించాలనే ఉద్దేశంతో సేఫ్టీ పూజను నిర్వహించారు. ఈ భద్రతా పూజ కార్యక్రమంలో



జీఎం ఎ. రాజేశ్వర్ రెడ్డి, ఏజెంట్ ములుకుంట్ల తిరుపతి, గని మేనేజర్ మాచర్ల రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గనిలో భద్రతే మొదటి ప్రాధాన్యత అని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని స్థాయిల్లో కఠినమైన భద్రతా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అగ్నిప్రమాదానికి సంబంధించిన కారణాలను సమీక్షి ంచి, అవసరమైన సాంకేతిక మరియు పరిపాలనా చర్యలు చేపడుతున్నామని, అలాగే ఉత్పత్తి స్థాయిని పునరుద్ధరించేందుకు అన్ని విభాగాల సమన్వయంతో చర్యలు అమలు చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు.

## హీలింగ్ రూట్స్ పుస్తకావిష్కరణ

బయ్యారం, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రానికి చెందిన శ్రీచైతన్య కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ ఉమ్మగాని ప్రమోద్‌కుమార్ ఔషద మొక్కల సమగ్ర సమాచారంతో రచించిన హీలింగ్ రూట్స్ పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ పుస్తకాన్ని శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య చేతుల మీదుగా పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనల పట్ల మన భారతీయ మూలికా సంపద పట్ల విద్యాసంస్థకు ఉన్న అంకితభావానికి ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచిందని తరగతి గదులకు పరిమితం కాకుండా పరిశోధనలను, విజ్ఞానాన్ని ప్రొత్సహించడంలో శ్రీచైతన్య కుటుంబం చూపుతున్న నిరంతర మద్దతుకు నిదర్శనమని అన్నారు. ప్రస్తుత సొసైటిలో ఔషద మొక్కలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఇంతటి గొప్ప పుస్తకాన్ని రచించిన ప్రమోద్‌కుమార్‌ను చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, సంస్థ ప్రతినిధులు, ప్రిన్సిపల్స్ అభినందించారు. వర్మ, బ్రహ్మం, ప్రకాష్, గోపాలకృష్ణ, రత్నాకర్, ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బాల్య మిత్రుల ఆర్థిక చేయూత

గార్ల, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:



స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం అన్న పదానికి సార్ధకత చేకూర్చుతూ అనారోగ్యంతో మృతిచెందిన మిత్రుడి కుటుంబానికి తొటి బాల్య మిత్రులు ఆర్థిక చేయూత అందించి తమ ఔదర్యాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన నందగిరి కృష్ణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. మృతునికి బార్య, ముగ్గురు పిల్లలు ఉండగా ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో బాల్య స్నేహితులందరూ ఒక్కటై సేకరించిన రూ. 32వేలు అందజేసి మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రమేష్, రామకృష్ణ, సలీం, రాము, రవి, కొండల్‌రావు, కొండల్, శ్రీధర్, వేణు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ శాంతియుత నిరసన

చిన్నగూడూరు, ఫిబ్రవరి2, ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు, డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆదేశాల మేరకు చిన్నగూడూరు మండలంలోని మేఘ్యతండా గ్రామపంచాయతీలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భూక్య చిరంజీవి ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పేరుతో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రాజకీయ కక్షతో కేసీఆర్‌పై వేదింపులకు పాల్పడుతుందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా చిన్నగూడూరు సోషల్‌మీడియా ఇంచార్జ్ బాదావత్ సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టకుండా ప్రతిపక్ష నాయకులను టార్గెట్ చేస్తూ రాజకీయ దాడులకు పాల్పడుతుందని విమర్శించారు. ఈ నిరసనలో రఘు, శ్రీకాంత్, నరేష్, లక్ష్మణ్, కృష్ణ, నరేందర్, మురళి, శ్రీనివాస్, వాల్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికైన బయ్యా నవీన్

బయ్యారం, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:



అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన బాల్‌బ్యాడ్మింటన్ యువ క్రీడాకారుడు బయ్యా నవీన్ ఇడోనేషియా దేశం బాలిలో ఈ నెల 13నుండి19వరకు జరుగనున్న అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడల్లో పాల్గొనే భారత జట్టుకు ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నవీన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బయ్య నవీన్ సాదించిన విజయం రాష్ట్ర యువతకు ఆదర్శమని, కష్టపడి సాదన చేస్తే అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించవచ్చని ఆయన నిరూపించారని ప్రశంసించారు. రాబోయే బాల్ బాడ్మింటన్ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఇండోనేషియా వెళ్లడానికి తనవంతు ఆర్థికసాయం అందిస్తానని తెలిపారు. బయ్యా నవీన్ మాట్లాడుతూ తనకు సహకరించిన కుటుంబ సభ్యులు, కోచ్‌లు, క్రీడాసంఘాల ప్రతినిధులకు ఎమ్మెల్యేకు, మూల మధుకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లక్ష్మిప్రసన్న, బయ్యారం సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్, తాడబోయిన ప్రభాకర్‌యాదవ్‌లు ఉన్నారు.

## కేసీఆర్ సిట్ విచారణకు మండల వ్యాప్తంగా ఆందోళనలు

బయ్యారం, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆదివారం సిట్ అధికారులు విచారించనున్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ ఆందోళనలకు పిలుపునిచ్చారు. రేవంత్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్‌ను వేదిస్తొందని ఆ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్యాపింగ్ పేరుతో కట్టుకథలు సృష్టించి సిట్ విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ మండల నాయకురాలు కల్పనసునీల్‌నాయక్ అన్నారు. నిరసనలో భాగంగా మండలంలో పలు గ్రామపంచాయతీల్లో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మల దహన కార్యక్రమాలు నిర్వహించారు. నిరసన చేస్తున్న బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కల్పనసునీల్‌నాయక్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని, కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకే ఈ విచారణ అని మండిపడ్డారు. ఈ నిరసనల్లో చంద్రమౌళి, సంపత్‌యాదవ్, కీర్తిఉదయ్, లెనిన్, దావ, శ్రీకాంత్, శోభన్, సందీప్, యాకయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వేదింపులు మానుకోవాలి

గార్ల, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:



ఫోన్ ట్యాపింగ్ సిట్ కేసులో విచారణ పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం వేదింపులు మానుకోవాలని మండలపార్టీ అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. వేదింపులను నిరసిస్తూ మండలపార్టీ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, రమేష్, సక్రు, యాకుబ్‌పాషా, వెంకట్, శ్రీనివాస్, అజార్, అనిల్, ప్రభాకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా శాంతినాథ్ దిగంబర జైన మందిరం ప్రారంభం

గార్ల, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:



జైనుల అత్యంత పవిత్రమైన శ్రీ1008శాంతినాథ్ దిగంబర జైన మందిరాన్ని అత్యంత వైభవంగా ఆదివారం ప్రారంభించారు. జైన మతస్థులు ప్రత్యేక దుస్తులు, వేషదారణలతో పెద్ద సంఖ్యలో పాల్గొని పూలమాలలతో వైభవంగా అలంకరించిన రథంపై సమస్త తీర్ధంకర దేవతలను అలంకరించి ప్రధాన పురవీదుల గుండా శోభయాత్ర నిర్వహించారు. ఈ శోభయాత్రలో జైనులు దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొని భజనలు, కీర్తనలు, దాండియా నృత్యాలతో ప్రధాన పురవీధుల పరిసరాలు ఆద్యాత్మిక వాతావరణం నెలకొంది. రథయాత్ర అనంతరం నూతనంగా నిర్మాణం చేపట్టిన ఆలయంలో మత గురువులు ప్రత్యేక పూజలతో సమస్త తీర్ధంకర దేవతలను శాస్రోక్తంగా ప్రతిష్టించారు. ఈ ఘట్టం మండల ప్రజలకు చారిత్రాకమైనదిగా, అద్భుత అనుభూతిని కలిగించేదిగా నిలిచిందని చెప్పుకున్నారు.

## మద్దిమేడారంలో పెరిగిన హుండి ఆదాయం

**-పూర్తయిన లెక్కింపు**

నల్లబెల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



మండలంలోని మద్ది మేడారం జాతరలో సమనమక్క సారలమ్మలు వన ప్రవేశం చేసిన అనంతరం ఆదివారం జాతర ప్రాంగణంలో దేవాదాయ శాఖ అధికారి నిడిగొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో జాతర చైర్మన్ పబ్బు రాజేష్, స్థానిక సర్పంచ్ ఎరుకల లలిత రఘునతో పాటు పోలీస్ రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ రాజ్ సిబ్బంది పర్యవేక్షణలో హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గత జాతరలో రూ.156052లు రాగా నేటి జాతరలో 178173 రూపాయల ఆదాయం రావడంతో సుమారు గత హుండి ఆదాయం కంటే 12వేల రూపాయలు పెరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా షాపుల సముదాయం కోసం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టెండర్ల ద్వారా వచ్చిన ఆదాయం గత జాతర కంటే తక్కువ రావడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర పూజారులు దురిశెట్టి నాగరాజు, హరికృష్ణ, సమ్మక్క, జాతర డైరక్టర్లు కదురు నరేష్, అనుముల సంపత్, మేడిద కర్ణాకర్, మంద లింగారెడ్డి, పెంతల బుచ్చిరెడ్డి, బూంపెల్లి శ్రీనివాస్, సూరినేని గోపాల్‌రావు, కన్నబోయిన సాంబయ్య, కత్తి కళ్యాణి, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్‌రెడ్డి, కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి విష్ణు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్స్ యూనియన్ ఎన్నిక

నల్లబెల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



నల్లబెల్లి మండలంలోని గ్రామపంచాయతీల్లో మల్టీ పర్పస్ వర్కర్లుగా విధులు నిర్వర్తిస్తున్న వర్కర్లు నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా మామిడిపల్లి సంపత్, ఉపాధ్యక్షులుగా గుగులోతు రాజు, ప్రధాన కార్యదర్శి శనిగరం చిరంజీవి, కార్యదర్శి అంబి రాజు, కోశాధికారి మామిడిపల్లి రవి, గౌరవ అధ్యక్షులు జన్ను సుదర్శన్, కమిటీ సభ్యులుగా జన్ను నరేష్, రాంబాబు, కొత్తపల్లి సదయ్య, పరికి సాల్మాన్, శనిగరం సాంబయ్య, రమేష్, చందర్, రామ్‌చందర్‌లను ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షుడు జన్ను సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని నరగామాల మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

## కక్ష్య సాధింపు చర్యల్లో భాగమే సిట్ నోటీసులు :

### ఎమ్మెల్సీ రవీందర్ రావుసిట్ నోటీసులకు మండల పార్టీ ధర్నా

నెల్లికుదురు,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చేయకపోవదాన్ని ఎండ కడుతూ, తెలంగాణ ప్రజల పక్షాన పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయిలో ఎదుర్కొనలేకే నేడు మున్సిపాలిటీ ఎన్నికల పురస్కరించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీలుస్తులు ఇచ్చి భయభ్రాంతుల గురి చేస్తున్నారని, కచ్చితంగా అప్రజాస్వామికమని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కెసిఆర్ నోటీసులు అన్ని తప్పు పడుతూ ఉన్నల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న ధర్నా కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ మార్నెని వెంకన్న కలిసి పాల్గొని మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు పరచడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. అమలు గాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. ఎండగాడుడుతూ ప్రజల పక్షాన పోరాడుతున్న, టిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదర నను చూసి ఈ విధంగా సిట్ నోటీసుల పేరుతో నాయకులకు, చివరకు తెలంగాణను సాధించి, పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలకు సేవలు అందించిన స్వాతి ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు అందించి లక్ష సాధింపు చర్యలకు పాల్పడడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరపాటి వెంకటరెడ్డి, మాజీ అధ్యక్షులు ఆకుల జగ్గయ్య, యాసం రమేష్, రబెల్లి నవీన్ రావ్, పులి రామచంద్రు, భోజ్యా నాయక్, కాసం వెంకటేశ్వర్ రెడ్డి, వెన్నాకుల శ్రీనివాస్, ఎండి రహిమాన్, వీరగని మల్లేశం, బత్తిని అనిల్, మంద అశోక్, అశ్విన్ సర్పంచులు బండి శ్రీనివాస్ పటేల్, బోడ నర్సింహా నాయక్, నెల్లికుదురు గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి, నాయకులు పాల్గొన్నారు.



## కేసీఆర్‌కు సిట్ నోటీసులపై భగ్గుమన్న బీఆర్ఎస్ నేతలు

### ఇనుగుర్తి అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా, రాస్తారోకో

ఇనుగుర్తి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావుకు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఇనుగుర్తి మండల కేంద్రంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఇనుగుర్తి మండల బీఆర్ఎస్ శ్రేణులు శనివారం స్థానిక పెద్ద బస్టాండ్ అంబేద్కర్ సెంటర్ వద్ద భారీ ఎత్తున ధర్నా మరియు రాస్తారోకో నిర్వహించారు. ఉదయం నుంచే అంబేద్కర్ సెంటర్‌కు చేరుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పై రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. "కేసీఆర్ జోలికొస్తే ఖబడ్దార్" అంటూ నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తించారు. ఈ నిరసన ప్రభావంతో ఇనుగుర్తి నుండి కేసముద్రం, నెల్లికుదురు, తొర్రూర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికులు ఇబ్బంది పడటంతో ఉద్రిక్తత పెరిగింది. కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేయడంతో స్థానిక ఎస్సై గంగారపు కరుణాకర్ రంగంలోకి దిగారు. అనంతరం బీఆర్ఎస్ మండల నాయకులతో చర్చలు జరిపి వెంటనే నిరసన కార్యక్రమాన్ని ఆపివేయాలని ఆదేశించగా నాయకులు వినకపోవడంతో వెంటనే వారిని రోడ్డు పై నుండి బలవంతంగా లేపి రోడ్డుపై ట్రాఫిక్ క్లియర్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మీడియాతో మాట్లాడుతూ.. కక్ష సాదింపులో భాగంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రాణాలను సైతం పనంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేండ్లు బంగారు తెలంగాణ పాలనను అందించి కేసీఆర్ ను అవమానించినట్లేనని, మంత్రులకు కేసీఆర్ ఎక్కడుంటారో తెలిసినట్లుగా సిట్ అధికారులకు తెలియదా? అని ప్రశించారు. ఎర్రవెల్లి ఫామ్ హౌజ్ లో కేసీఆర్ ఉంటే నోటీసులు నందీనగర్ ఇంటికెలా అంటిస్తారని ఖండించారు. ఇది ముమ్మాటికి కేసీఆర్ ను ఏదో ఒక రకంగా అవమానించాలనే చేసిన కుట్ర అన పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అటకెక్కించి, 420 హామీలను ప్రక్కనపెట్టి ప్రతిపక్ష నాయకులపై కక్ష కట్టాలని చూస్తున్న రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ కి మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెప్తారని, ముమ్మాటికీ రాష్ట్రంలో వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్లు దీకొండ వెంకన్న, గుండా వెంకన్న, కసరబోయిన విజయ్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నేతలు దార్ల రాంమూర్తి, బేతమల్ల చంద్రయ్య, మలిశెట్టి శోభన్, నరేందర్, పింగిళి శ్రీనివాస్, సుమన్ గౌడ్, మద్దెల సుధాకర్, మలిశెట్టి రవి, యాకయ్య, పెండ్లి మహేందర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామాల నాయకులు, యువజన విభాగం, గిరిజన, సోషల్ మీడియా విభాగాల నాయకులు పాల్గొన్నారు.



## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

తొర్రూరు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ 5వ వార్డ్ బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి పైండ్ల రాజేష్ యాదవ్ అన్నారు. ఆదివారం 5వ వార్డులో ఇంటింట ప్రచారం నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఆదరించి గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ సహకారంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. తొర్రూరు పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నానని తెలిపారు, తనను ఆశీర్వదిస్తే వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని అన్నారు, కేంద్ర ప్రభుత్వ సహకారంతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు వంటి సౌకర్యాలు సమకూరేలా కృషి చేస్తానని తెలిపారు. వార్డు ప్రజలు పెద్ద మనసుతో ఆలోచించి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు



## మున్సిపాలిటీలో ఊపందుకున్న ఎన్నికల ప్రచారం..

### 16 వార్డుల్లో కాంగ్రెస్ గెలవడం ఖాయం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

4వ వార్డులో జరుగుతున్న ప్రచారం ప్రజల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రచార తీరును చూస్తుంటే 04వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జలకం శ్రీనివాస్ గెలుపు ఖాయమని స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి లు అన్నారుఆదివారం పట్టణంలో 4,12 వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జలకం శ్రీనివాస్, కేతావత్ శ్రేయ తరపున విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.. అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. వార్డుల లో ఇంటింటి ప్రచారం ప్రారంభించి, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడారు. వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డుల ను అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తామని, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.



# తొర్రూరు వార్త

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవం

ఇనుగుర్తి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:

మండలం లోని గంజి కొమురారెడ్డి మామిడి తోటలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు జాటోత్ హరిచంద్ మాట్లాడుతూ.. ఒకరి కోసం అందరూ, అందరి కోసం ఒక్కరూ అన్నట్టు సంఘం స్థాపించామని, సంక్షేమ సంఘం తో ఆర్థికంగా,



మాట పూర్వకంగా నైన ఒకరికొకరు సహకారం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం సంఘం లో ఉన్న సభ్యులు ప్రజాప్రతినిధులుగా అయిన సర్పంచ్ లు చీన్యా తండా సర్పంచ్ జాటోత్ హరిచంద్ నాయక్, అయ్యగారిపల్లి సర్పంచ్ మలిశెట్టి శోభన్, వార్డు సభ్యులు నూనావత్ యాకుబ్, లకావత్ రమేష్, ఎం. డి రహీం, మామిడి కిరణ్ లను శాలువాతో సన్మానించారు. అదే విధంగా ఆదివారం రోజు పుట్టినరోజు జరుపుకున్న మలిశెట్టి రవి, ఎం.డి పాషా లతో కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో సంఘం గౌరవ అధ్యక్షులు లింగాల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి మామిడి శోభన్, కోశాధికారి పింగిలి ప్రభాకర్, గౌరవ సలహాదారులు బైరి అశోక్, ఉపాధ్యక్షులు మలిశెట్టి రవి, కూటికంటి మధు, మట్టపల్లి అశోక్, సహాయ కార్యదర్శులు సుంకరి రజిని, గుగులోత్ నరేందర్, ఆడిట్ కమిటీ సభ్యులు శ్రీరామ్ చందర్, ఎం.డి పాషా, కార్యవర్గ సభ్యులు లకావత్ సంతోష్, మలిశెట్టి శోభన్, నునావత్ బాలు, బానోత్ రామన్న, రహీం లతో పాటు యాభై మంది సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాలి:

### సర్పంచ్ తమ్మడపల్లి కుమార్

ఇనుగుర్తి, పిబ్రవరి 1, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండల కేంద్రంలోని చిన్న బస్టాండ్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రముఖ ఫార్మసీ నెట్‌వర్క్ ఖిమెడ్‌ప్లస్‌ఖి మెడికల్ షాప్ ను అదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇనుగుర్తి సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, వార్డు మెంబర్లు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజ్మెంట్, ప్రతినిధులు, మాట్లాడుతూ...నాణ్యమైన మందులను సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడమే మెడ్‌ప్లస్ లక్ష్యమని తెలిపారు. ఈ నూతన శాఖలో అన్ని రకాల అల్లోపతి మందులు, సర్జికల్ ఐటమ్స్, బేబీ కేర్ ఉత్పత్తులు మరియు జనరల్ వెల్‌నెస్ ప్రొడక్ట్స్ లభిస్తాయని పేర్కొన్నారు. అన్ని మందులపై ఆకర్షణీయమైన తగ్గింపులు, అనుభవజ్ఞులైన ఫార్మసిస్ట్‌ల సేవలు, పరిశుభ్రమైన మరియు ఏసీ వసతి గల స్టోర్, తక్కువ ధరకే నాణ్యమైన మెడ్‌ప్లస్ జెనరిక్స్ లభిస్తుందని తెలియజేశారు.. నూతన శాఖ ప్రారంభం సందర్భంగా వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు ప్రకటించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గంజి రాజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు నద్దునూరి ప్రశాంత్, గుజ్జునూరి శ్రీకాంత్, బూర ఇస్తారి, మాంకాలి రాం సలీమ్, ఆలయ పూజారి, కృష్ణమాచార్యులు, షాప్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు



## ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనానికి సైకిల్ యాత్ర

*గూడూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం కొరకు మండలంలోని తీగలవేణి శివారు బాల్యానాయక్‌తండాకు చెందిన బానోతు



నితిన్ అనే యువకుడు సైకిల్ యాత్ర చేపట్టాడు. ఈమేరకు ఆదివారం యువకుడి సైకిల్ యాత్రను ఉమ్మడి వరంగల్‌జిల్లా ఎంపిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు, తీగలవేణి మాజీ ఎంపిటిసి వేం వాసుదేవరెడ్డి, సర్పంచ్ దారావత్ రాజులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్వాదశజ్యోతిర్లింగాల పుణ్య క్షేత్రాలను దర్శించుకునేందుకు తమ గ్రామం నుండి నితిన్ సైకిల్ యాత్ర చేపట్టడం తమకు ఆనందంగా ఉందన్నారు. ఈ యాత్ర ద్వారా దేశంలోని ప్రాంతాల మధ్య ఉన్న అసమానతలను తొలిగించుకోవాలన్న ఒక సందేశం సమాజానికి వెళుతుందన్నారు. సైకిల్ యాత్ర విజయవంతం కావాలని నితిన్‌ను అభినందించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి ఆయనకు రూ.10వేలు ఆర్థికసాయమందించారు.

## గూడూరులో బిఆర్ఎస్ ఆందోళన

*గూడూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా గూడూరులో కూడా బిఆర్ఎస్



మండలశాఖ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈమేరకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. సిఎం వ్యతిరేక నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. పోలీసుల రంగ ప్రవేశంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్‌రావు, కార్యదర్శి నూకల సురేందర్‌లతో పాటు నర్సింహనాయక్, చీదురు వెంకన్న, ఎండి రహీం, వాంకుడోతు కటార్‌సింగ్, భూక్య సురేష్, బెజ్జం రమేష్, స్టాలిన్, అశోక్, శ్రీహరి, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలివ్వాలి

*గూడూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

సాదాబైనామా ద్వారా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకున్న రైతులందరికీ పట్టదారు పాస్‌పుస్తకాలు జారీ చేయాలని సిపిఎం గూడూరు ఏరియా కమిటి కార్యదర్శి నక్క సైదులు కోరారు. మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 2500 మంది రైతులు సాదాబైనామా ద్వారా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకొని పట్టా పాస్‌బుక్కుల కొరకు ఎదురు చూస్తున్నారన్నారు. ధరణి స్థానంలో భూభారతిని అమలు చేస్తున్నా ఇప్పటి వరకు ఆన్‌లైన్ చేసుకున్న రైతుల సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సాదాబైనామా రైతులకు పట్టాపాస్‌బుక్కులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కృష్ణ, మల్లేషం, వీరన్న, లక్ష్మి, నరేష్, వెంకటేశ్వర్లు, పావని పాల్గొన్నారు.

## రాజకీయ కక్ష తోనే కేసిఆర్‌కు నోటీసులు

### -ప్రజాసమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే ప్రభుత్వ డ్రామాలు

*నల్లబెల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడం రాజకీయ కక్షతోనే బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బానోతు సారంగపాణి దుయ్యబట్టారు. ఈ సందర్భంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని రాస్తారోకోతో పాటు మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా



సారంగపాణి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కాలయాపన చేయడాన్ని ఎండగట్టే ప్రయత్నం చేస్తున్నా బిఆర్ఎస్ నాయకులను కావాలనే సిట్ నోటీసుల పేరుతో ప్రజా సమస్యల నుండి దృష్టి మళ్లించేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ఈ మహాధర్నా నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పూర్తిగా విఫలమైన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి పరిణామాలకు తెరలేపిందని విమర్శించారు. అనంతరం నల్లబ్యాడ్జీలు ధరించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇంచార్జిలు గందె శ్రీనివాస్‌గుప్తా, ఇంగ్లి శివాజీ, మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి1,ప్రభాతవార్త:*

ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి అంబటి రాంబాబు టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఉద్దేశించి ఉపయోగించిన భాష అత్యంత హేయమైందని అతన్ని కఠినంగా శిక్షించాలంటూ పార్లమెంట్ అడహాక్ కమిటీ సభ్యుడు నాగేశ్వర్‌రావు అధ్యక్షతన జిల్లాలోని ముల్కలపల్లి జాతీయ రహదారిపై రాస్తా రోకో నిర్వహించి అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సంద



ర్భంగా జిల్లా టిడిపి పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రిని బూతులు తిట్టడం వ్యవస్థలను అగౌరవపరుచడమేనని ప్రజల మధ్య విద్వేశాలు ప్రేరేపించేలా అసభ్య పదజాలంతో మాట్లాడడం చట్టరీత్యా నేరమని తక్షణమే అతన్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌చంద్‌వ్యాస్, మల్లికార్జునరావు, పాండురంగయ్య, మురళి, వీరయ్య, పెంటయ్య, శోభన్‌బాబు, ఉపేందర్, విజయలక్ష్మి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## సాదా సీదా బడ్జెట్

### -డాక్టర్ తిరునహరి శేషు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :*

మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన మూడవ బడ్జెట్ గత రెండు బడ్జెట్‌లతో పోల్చితే కొత్తదనం లేని ఒక సాదాసీదా బడ్జెట్ గానే కనిపిస్తుందని డాక్టర్ తిరునహరి శేషు అభిప్రాయం వ్యక్తంచేశారు. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో యువశక్తి బడ్జెట్ గా అభివర్ణించినా నిరుద్యోగ నిర్మూలనకి ఉపాధి కల్పనకి ప్రత్యేక చర్యలు ప్రకటించకపోవటం నిరుద్యోగులను, ఆదాయ పన్ను స్లాబులను మార్చకపోవడం వలన మధ్యతరగతిని, వేతన జీవులను బడ్జెట్ నిరాశపరిచిందనే చెప్పాలి.



53.47 లక్షల కోట్ల రూ పాయల బడ్జెట్‌లో వ్యవసాయ, గ్రామీణ, విద్య, ఆరోగ్య రంగాలకి కేటా యింపులు సంతృప్తికరంగా లేవు అన్నారు. 7హై స్పీడ్ రైల్ కారిడార్సులలో మూడు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి ఉండటం, ఈ బడ్జెట్‌లో కూడా అప్పుల ద్వారా 24శాతం ఆదాయం సమకూర్చుకోవటం కొసమెరుపు అన్నారు.




## పూనుగుండ్ల చేరుకున్న పగిడిద్దరాజు

*గంగారం ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*



ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరగా పేరు ఉన్న మేడారం సమ్మక్క భర్త పగిడిద్దరాజు మేడారంలో మూడు రోజులు గద్దెపై కొలువుదీరి భక్తుల దర్శనం అనంతరం శనివారం సాయంత్రం 6 గంటలకు మేడారం నుండి బయలుదేరి ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనగొండ్లలో పగిడిద్దరాజు ఆలయంలో కొలువుదీరాడు ఈనెల 4 నుండి 6 వరకు సమ్మక్క పగిడిద్దరాజుల నాగవల్లి తిరువారం జాతరగా మూడు రోజులు అంగరంగ వైభవంగా జరుపుకుంటూరు

## ఏకలవ్యలో ప్రవేశాలకు ధరఖాస్తులు

*కొత్తగూడ, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త*

మండలంలోని పోగుళ్లపల్లి గ్రామంలో వృప్పకవల్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లోప్రవేశానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అజయ్ సింగ్ తెలిపారు. సిబిఎస్ఇకి అనుబంధంగా ఉన్న స్కూల్లో ఆరవ తరగతి ప్రవేశాల కొరకు షెడ్యూల్ తెగల (ఎస్టీ) వర్గానికి చెందిన ఐదవ తరగతి చదువుతున్న అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు 31మార్చి2013 నుండి 31 మార్చి 2016 మధ్య జన్మించి ఉండాలన్నారు. దివ్యాంగులైన పిల్లలకు రెండు సంవత్స రాల వయో సడలింపు ఉంటుందని, వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో 2 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో 1.50 లక్షలకు మించకూడదన్నారు. ఈ నెల 20 లోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆరవ తరగతిలో 30 సీట్లు బాలురకు, 30 సీట్లు బాలికలకు కేటాయించనున్నట్లు తెలిపారు. పాఠశాలలో 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుడికి నివాళులు

*కేసముద్రం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

మండలంలోని నారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గురుసోజు ప్రతాపచారి ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రతాపచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతాపచారి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, గ్రామ సర్పంచ్ ధరావత్ యమునా సుమన్ నాయక్, మార్కెట్ డైరెక్టర్లు గుగులోతు వీరన్న, చిత్రాల వసంతరావు, వార్డు సభ్యులు తాడూరి కవిత ఉమేష్, మాజీ ఎంపీటీసీ దారావత్ రవి నాయక్, గ్రామ మాజీ సర్పంచ్ ఊకంటి సారంగ రెడ్డి, సపావట్ వీరన్న, గుగులోత్ మంగీలాల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# బడ్జెట్‌లో తెలంగాణ తీరని అన్యాయం

**-తెలంగాణ పై వివక్ష చూపుతున్న కేంద్రం**

**-తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

తెలంగాణ పై కేంద్ర బడ్జెట్ లో మరోసారి మొండి చేయి చూపిందని, తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం చేసిందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరూ ఈ బడ్జెట్ లో అయిన కేంద్రం వివక్షపూరితంగా కాకుండా ప్రమశిక్షణ తో న్యాయబద్ధంగా కేటాయిస్తారని ఆశగా ఎదురుచూస్తున్నామన్నారు.తెలంగాణ పట్ల కేంద్రం మరోసారి వివక్ష చూపిందన్నారు. గత ఏడాది కేంద్రం తెలంగాణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినప్పుడు శాసన సభ వేదికగా కేంద్రం ను నిలదీయడం జరిగిందన్నారు.రాష్ట్రానికి కావలసిన అంశాలపై ముఖ్యమంత్రి మంత్రులు ప్రధాన మంత్రి,కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.తమిళనాడు మాదిరి ఇక్కడ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు.తెలంగాణ ప్రోగ్రెసివ్ గ్రోత్ ఉన్న రాష్ట్రం దేశంలో 29 రాష్ట్రాల్లో తెలంగాణ లో పార్టీలకు అతీతంగా తెలంగాణ అభివృద్ధికి 2047 తో ముందుకు పోతున్నామన్నారు.హైదరాబాద్ అన్ని రకాల వాతావరణాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు భూగర్భ వనరులు , ప్రకృతి అంశాలు..ఐటీ రంగం దేశంలోనే నెంబర్ వన్ హైదరాబాద్ విస్తరణ పెరుగుతున్నప్పుడు కోర్ అర్బన్ విస్తరిస్తున్నప్పుడు.. రీజనల్ రింగ్ రోడ్డు అడిగాం.. రింగ్ రోడ్డు కి రీజనల్ రింగ్ రోడ్డు కి మధ్య రోడ్ల అభివృద్ధి అడిగాం మొండి చేయి చూపింది..మూసి అభివృద్ధికి నిధులు అడిగామన్నారు. ఆంధ్రప్రదేశ్ కి నిధులు అడగడం పట్ల ఎందుకు ఇచ్చారని మేము అడగడం లేదన్నారు. ఆ ప్రభుత్వం మీదనే మోదీ ప్రభుత్వం ఉంది..మాది చిన్న వయసు గల రాష్ట్రం..గత 10 సంవత్సరాలుగా గత ప్రభుత్వం కేంద్రంతో సయోధ్య లేకుండా మాకు రావాల్సినవి అడగలేకపోయింది..మేము అలా కాదు రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రధాన మంత్రి దృష్టికి తీసుకుపోయినా వివక్ష చూపిస్తున్నారు..ప్రతిపక్ష పార్టీల విమర్శిస్తున్న ప్రధాన మంత్రి ,కేంద్ర మంత్రులను మా ముఖ్యమంత్రి గారు తెలంగాణ ప్రయోజనాల కోసం కలుస్తున్న తెలంగాణ పట్ల వివక్ష చూపిస్తున్నారు..ప్రపంచంలో ప్రతి కార్యక్రమానికి హాజరయ్యే వ్యక్తి కుంభమేళ లాంటి మేడారం జాతర కు ఎందుకు రాలేదు ..తెలంగాణ ప్రజల ఆకాంక్ష తల్లిని చంపి బిడ్డను ఇచ్చారని మమల్ని అవమానించారు..బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడలేదు..కేంద్రం తెలంగాణ కి ఇచ్చిన మొండి చేయి పై గతంలో ఉద్యమంలో మాదిరి సకల జనులు అప్రమత్తంగా ఉండాలి..తెలంగాణ నుండి 8 మంది ఎంపీలు ఉన్నారు.. తెలంగాణ ప్రభుత్వం దేవాలయ అభివృద్ధి కి జాతర కి ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు.మేడారం జాతర కి 4 వేల బస్సులు నడిపిందన్నారు. ప్రత్యేకంగా బస్సులకు కేటాయించిన రూట్లలో అనేక వాహనాలు వచ్చాయన్నారు.మా ఆర్టీసీ డ్రైవర్లకు ,కండక్టర్లకు సెల్యూట్ చేస్తున్న.. విమర్శలు పట్టించుకోవద్దన్నారు. 50 వేల బారికేడ్లు వేశాం..నిరంతరం మా సిబ్బంది శ్రమించారు.మా సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఎక్కడ ఇబ్బందులు జరగలేదన్నారు. మా పొరపాటు ఎక్కడ లేదన్నారు.జాతర కోసం నిరంతరం శ్రమించిన మా సిబ్బంది కి అభినందనలు తెలిపారు.మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 7 మున్సిపాలిటీ లు ఉన్నాయి.. నేను ఈ పార్లమెంట్ కి మున్సిపల్ ఎన్నికలకు సమన్వయకర్త గా ఇక్కడికి వచ్చాను..మహబూబాబాద్ లో ఉన్న 156 స్థానాలు గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.. ఈ మున్సిపాలిటీ లు అన్ని కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానాలు..ఈ ఏడు మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తాం..గత 10 సంవత్సరాలుగా ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు రాలేదన్నారు. మేము నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం..రేషన్ కార్డులు ,సన్న బియ్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామన్నారు.నర్సంపేట మున్సిపాలిటీలో ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక కొలిక్కి వచ్చింది..వారికి బిఫార్మ్ అందించి గ్రౌండ్ లో ప్రచారం నిర్వహిస్తున్నారు.అర్బన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామన్నారు. రోడ్లు ,డ్రైనేజీ ,ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రత్యేక కార్యాచరణ తీసుకున్నామన్నారు. సమావేశంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పిసిసి సభ్యులు పెండెం రామానంద్ , వరంగల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అయూబ్, ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నెల రోజుల పాటు పోలీస్ యాక్ట్ అమలు

**ఫిబ్రవరి 28 వరకు ఆంక్షలు పొడిగింపు**

**ముందస్తు అనుమతి లేకుండా నిరసనలు, ర్యాలీలు చేపడితే కఠిన చర్యలు**

**ఎన్నికల కోడ్ దృష్ట్యా సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలను పరిరక్షి చే ఉద్దేశంతో ఈ నెల (ఫిబ్రవరి) 1వ తేదీ నుండి 28వ తేదీ వరకు నెల రోజుల పాటు ట30, 30(ఎ) పోలీస్ యాక్ట్ – 1861ట అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ ఆదివారం ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో శాంతియుత వాతావరణానికి ఎలాంటి భంగం కలగకుండా ఈ నిర్ణయం తీసుకు న్నట్లు వెల్లడించారు. ఈ నిబంధనలు అమలులో ఉన్న సమయంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సభలు లేదా సమావేశాలు నిర్వహిం చడం చట్టవిరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమించి ప్రజాధనానికి నష్టం కలిగించినా లేదా చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల కోడ్ అమలుపై ప్రత్యేక దృష్టి...బ హూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్న విషయాన్ని ఎస్పీ గుర్తుచేశారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు లేదా ఇతర వ్యక్తులను వ్యక్తిగతంగా దూషించినా, కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినా ఉపేక్షి చేది లేదన్నారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాలలో అభ్యంతరకర పోస్టులు పెట వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు మరియు రాజకీయ పార్టీల నాయకులు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి1,ప్రభాతవార్త:**

త్వరలో జరుగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో ఎమ్మెల్యే మురళినాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళినాయక్, దేవి ప్రసన్నలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు గెలిచేలా నేతలు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. పొత్తులో భాగంగా సీపీఐ పోటీ చేస్తున్న స్థానాల్లో కాంగ్రెస్, సీపీఐ కలిసి పనిచేయాలని సూచించారు. సెలెక్ట్ ఎలెక్ట్ ద్వారా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని పార్టీ ప్రకటించిన అభ్యర్థులకు మద్దతు తెలుపాలని, పార్టీ నుండి పోటీచేసిన ఇతరులు మూడవ తేదీ లోపు నామినేషన్లు విత్‌డ్రా చేసుకోవాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారికి అనేక పదవుల అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





## కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం పట్ల మానుకోటలో నిరసనలు

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి1,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం పట్ల మానుకోట బిఆర్ఎస్ మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, మాజీ ఎంపి మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లు తీవ్రస్థాయిలో వ్యతిరేకించారు. ఈ సందర్భంగా నల్లబ్యాడ్జిలతో భారీ ర్యాలీ నిర్వహించి తహశీల్దారు కార్యాలయం ఎదుట రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గుంటనక్కల గాండ్రింపులకు కేసీఆర్ భయపడరన్నారు. కేసీఆర్ మాములు వ్యక్తి కాదని గాంధీ తర్వాత తెలంగాణ సాధనలో అంతటి పాత్ర పోషించిన యోధుడని కొనియాడారు. తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలిపెట్టాడని అన్నారు. కాళేశ్వరం, ఈ రేసు అన్నారని ఇప్పుడు ఏది లేదని తెటతెల్లమైందని ఇప్పుడు సిట్ పేరుతో బెదిరించాలని చూస్తున్నారని కేసీఆర్‌ను అరెస్ట్ చేయాలని చూస్తే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## పరకాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

**పరకాల ఫిబ్రవరి 1 (ప్రభాత వార్త**

)అవినీతి పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను తరిమికొట్టి పరకాల అభివృద్ధికి బీజేపీకి అవకాశం ఇవ్వాలని బీజేపీ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.ఆదివారం పరకాల పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పరకాల బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ గత ఎమ్మెల్యే వ్యాపార ధోరణితో వ్యవహరిస్తూ భూ దందాలకు పాల్పడ్డారని, పరకాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. అలాగే ప్రస్తుత ఎమ్మెల్యేకు పరకాలతో ఎలాంటి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తూ అభివృద్ధిపై నిరక్ష ్యం వహిస్తున్నారని విమర్శించారు

## నోటీస్ పంపుతేనే ఇంత గందరగోళమా

**ఫిబ్రవరి 01, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో భాగంగా సిట్ విచారణకు హాజరు కావాలని పిలిచిన నేపథ్యంలో ఆదివారం రాష్ట్రంలో నిరసన బాటలు చేపట్టిన క్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పందించారు. నోటీస్ పంపింతినే ఇంత గందరగోళమ ? మీరు తప్పు చేయని వారైతే ఇవన్నీ రాస్తారోకోలు, నిరసనలు ఎందుకు ? సొంత కూతురే చెప్పింది కదా.. నువ్వు తప్పు చేయకపోతే,నువ్వు నిజాయితీ పరుడివే ఐతే సిట్ ముందు వెళ్లి నిరూపించుకో అని అన్నారు. సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పు..??గతంలో విచారణలు లేకుండా కేసులు పెట్టి,జైల్లోకి పంపారు కదా. నిరసనలు తెలిసినంత మాత్రాన అబద్ధాలు నిజాలు అవుతాయా అని అన్నారు. అధికారాలకు విజ్ఞప్తి మీ చట్టం పరిధిలో ఉన్న విధానంలో మీరు వెళ్లండి. 70 ఏళ్ల వయసులో ఉన్నావు, 80 వేల పుస్తకాలు చదివిన అన్నావు, ఇదేనా మీ ఆలోచన విధానం.ప్రజలారా వీరి కపట వేషాలను నమ్మవద్దు. చేసేది తప్పులు మళ్లీ స్వరాష్ట్రం, ఉద్యమం అని గొప్పలు చెప్పుకుంటూ ఉంటారు. కన్నుకుతురే మీరు తప్పు చేశారని చెప్తుంది కదా.చట్టంలో ఉన్నప్పుడు తప్పు చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షి ంచేది లేదు.

## మా నానమ్మను గెలిపించండి

**పరకాల ఫిబ్రవరి 1 (ప్రభాత వార్త)**

పరకాల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 12వ వార్డులో ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. 12 వ వార్డులో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ అభ్యర్థి గంట కళావతి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె వెంట ఉన్న తన మనవరాలు"మా నానమ్మకు ఓటు వేసి గెలిపించండి" అంటూ ఓటర్లను మనస్ఫూర్తిగా కోరింది. చిన్నారి అమాయకమైన అభ్యర్థనకు ఓటర్ల హృదయాలు కరిగిపోయాయి. ఆమెను ఆప్యాయంగా ఒడిలో కూర్చోబెట్టుకున్న ఓటర్లు,"మా ఓటు మీ నానమ్మకే, ఆమెనే కౌన్సిలర్‌గా గెలిపిస్తాం" అంటూ హామీ ఇచ్చారు. దీనితో ఆనందం వ్యక్తం చేసిన చిన్నారి ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపగా, ఆ దృశ్యం అక్కడున్న వారందరినీ భావోద్వేగానికి గురి చేసింది. ఈ సంఘటన ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రగట్టుగుట్ట జంక్షన్ లో బిఆర్ఎస్ రాస్తారోకో

**జనవరి 01, ప్రభాతవార్త.**

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు సెట్ నోటీసులు ఇవ్వడం పై ఆగ్రహించిన బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం హసన్ పర్తి మండలంలోని ఎర్రగట్టుగుట్ట జంక్షన్ లో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు బండి రజని కుమార్, 66వ డివిజన్ అధ్యక్షుడు పాపి శెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ రాస్తారోకో కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పాల్గొని మాట్లాడారు. ఉద్యమ నేత, అలుపెరగని పోరాట యోధుడు, తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు సీట్ నోటీసులు ఇవ్వడం, కమిషన్లు వేసి భయపెట్టడం పిరికిపంద చర్యగా అభివర్ణించాడు. ఎన్ని విధాలుగా ప్రయత్నించిన కెసిఆర్ ను ముట్టుకోవడం కాంగ్రెస్ పార్టీ తరం కాదని హెచ్చరించాడు. నేటి తెలంగాణ అల్లకల్లోలంగా ఉందని పాలన చేతకాని నాయకులు అధికారంలో ఉండడం వలనే అన్ని విధాలుగా వెనుకబడి పోతున్నామని గుర్తు చేశారు. రానున్న ఎలాంటి ఎన్నికలు అయిన ఇక బి ఆర్ ఎస్ జండా ఎగురుతోందని తెలిపాడు. రోడ్డుకిరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ సమస్యను తొలగించడానికి కాకతీయ యూనివర్సిటీ పోలీసులు ధర్నా చేస్తున్న నాయకులను, కార్యకర్తలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ధర్నా కార్యక్రమంలో గడ్డం శివరాం ప్రసాద్, వెంకటేశ్వర రెడ్డి, విక్టర్ బాబు, బోడ యుగంధర్, మేకల రాజేందర్, శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, యువ నాయకుడు శ్రీకాంత్ లతోపాటు హసన్ పర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిఆర్ఎస్

## కెసిఆర్ ను ముట్టుకుంటే మరో తెలంగాణ ఉద్యమం చేస్తాం

**బిఆర్ఎస్ అధ్యక్షుడు మండల సురేందర్**

**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 1 (ప్రభాత వార్త)**

మాజీ సీఎం కేసీఆర్ కు ఫోన్ టాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. సీఎం దిష్టిబొమ్మ దహనం చేయడానికి యత్నించగా పోలీసులు అడ్డుకొని దిష్టిబొమ్మను లాక్కున్నారు. రాస్తారోకోతో సుమారు రెండు కిలోమీటర్ల మేరా వాహనాలు నిలిచిపోయాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీని దొంగ చాటున దెబ్బ తీయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో



సీట్ విచారణకు సమయం కోరిన ఇవ్వకుండా ఇంటి గోడకు నోటీసులు అతికించడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల కాలంలో రెండు మూడు హామీలు తప్ప ఇచ్చిన హామీలు ఏవి అమలు చేయలేదని, రైతుబంధు, తులం బంగారం ఏమైందని , రైతులకు యూరియా ఇవ్వని ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించి మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందడానికే సిట్ విచారణ ముందుకు తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్, అప్పని పద్మ, ధర్నా శ్రీనివాస్, కండె సుధాకర్, శనిగరం సదానందం, కొక్కరకొండ రాజు, హరిలాల్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ సారయ్య దంపతులు

**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 1 (ప్రభాత వార్త)**



ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన భద్రకాళి సమేత కొత్తకొండ వీరభద్ర స్వామి వారిని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ కి ఘనస్వాగతం పలికి స్వామివారికి కోడె , కోరమిషం, గుమ్మడికాయతో చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అర్చకులు స్వామి వారి చిత్రపటం అందజేసి స్వామివారి తీర్థప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజయ్య ,మొగిలిపాలెం రాంబాబు, శ్రవణ్, శ్రీకాంత్, వినయ్ శర్మ, ముల్కనూర్ ఎస్సై రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు సిట్ నోటీసుల జారీని ఖండిస్తూ బిఆర్ఎస్ నిరసన ధర్నా.



**శాయంపేట, ఫిబ్రవరి 1,(ప్రభాతవార్త)**

:తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో సిట్ నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తూ, బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శాయంపేట మండలం మాందారిపేట ప్రధాన రహదారిపై శుక్రవారం నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌పై అక్రమంగా కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు ఆరోపించారు. రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు.బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కేసీఆర్‌ను లక్ష ్యంగా చేసుకుని సిట్ నోటీసులు జారీ చేయడం వెనుక దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, దాసి శ్రావణ్ కుమార్,గుర్రం అశోక్, గంట శ్యాంసుందర్ రెడ్డి, జిన్న రాజేందర్, పసుల ప్రవీణ్, రేణుకుంట్ల సుమన్, రాజిరెడ్డి, కొమ్ముల నాని, మామిడి అశోక్, మోహన్, గడిపె విజయ్ కుమార్, గాదె రాజేందర్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శాయంపేటలో మడేలేశ్వర స్వామి జయంతి వేడుకలు

**శాయంపేట, ఫిబ్రవరి 1, (ప్రభావత వార్త)**

రజకుల ఆరాధ్య దైవం శ్రీ మడేలేశ్వర స్వామి జయంతి వేడుకలను రజక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం మడేలేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రజకవీధిలో మడేలేశ్వర స్వామి చిత్రపటాన్ని పూలతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి కుటుంబం టెంకాయ కొట్టి మడేలేశ్వర స్వామిని మొక్కుకున్నారు. అనంతరం మధ్యాహ్నం మహాన్నదన కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం సాయంత్రం గ్రామములోని పుర వీధుల్లో మడేలేశ్వర స్వామి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. రజక కులస్తులు జిల్లాలో మొదటిసారిగా శాయంపేటలో మడేలేశ్వర స్వామి జయంతి వేడుకలు నిర్వహించడం హర్షనీయమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ ఉత్సవలలలో రజక సంఘం నాయకులు నడిగొట్టు సాంబయ్య, పైండ్ల రమేష్, నడిగొట్టు మొగిలి, నడిగొట్టు సాంబయ్య, కొత్తపల్లి రవీందర్, పున్నం సాంబయ్య, రాయరాకుల సుమన్, నడిగొట్టు రాజు, యూత్ సభ్యులు పున్నం అఖిల్, నడిగొట్టు అరవింద్, రంజిత్, అశ్విత్ సాయిచరణ్ రజక కులస్తులు పాల్గొన్నారు.

## ' వివిపి, వివిఐపి, ప్రైవేటు వాహనాల తో ట్రాఫిక్ జావ్

**జనవరి 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:మేడారంలో తిరుగు ప్రయాణికుల జాతర శనివారం ఉదయం నుండి మొదలైంది. జాతర మొదలైన దగ్గర నుండి ఆదివారం సాయంత్రం వరకు సుమారు రెండు కోట్ల జనాభా మేడారం సమ్మక్క, సారలమ్మ లను దర్శించుకున్నట్లు అంచనాలు తెలియజేస్తున్నాయి. మొత్తం మీద జాతర సందర్భంగా ఆర్టీసీ 4 వేల పైచిలుకు బస్సులతో భారీ ఏర్పాట్లు చేసింది. కానీ వీఐపీ వివిఐపీల తాకిడితో బస్సులో ప్రయాణించే ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడ్డారు మరో ప్రక్క ప్రైవేట్ వాహనాలకు వెహికల్ పాసులు ఇవ్వడంతో ప్రైవేట్ వాహనదారులు ఇస్తారాజ్యంగా ఒక క్రమ పద్ధతిలో పోకుండా బస్సులను ఓవర్టేక్ చేస్తూ రెండోవైపున దూసుకొని పోవడంతో ఆర్టీసీ వాహనాలు ఎక్కడెక్కడ నిలిచిపోయాయి ప్రైవేట్ వాహనదారులు ఇష్టారాజ్యంగా నడిపి రెండు గడ్డంగా బస్సులను పెట్టడంతో పూర్తిగా ట్రాఫిక్ జామే ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులు పూర్తి అసహనానికి గురయ్యారు. ఆర్టీసీ డ్రైవర్లు క్రమశిక్షణతో ఒక పద్ధతి ప్రకారం హనుమకొండ నుంచి మొదలు మేడారం వరకు ఒకపక్కే వాహనాలు నడపడమే కాకుండా ఏ ఒక్క డ్రైవరు ఓవర్ టేక్ చేయకుండా జాతర పొడుగునా ఆర్టీసీ అధికారులు ఇచ్చిన ఆదేశం ప్రకారం నిబంధనలతో బస్సులను నడిపించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్షి ్మ పథకం తో మహిళలు ఈసారి లక్షలాదిగా సమ్మక్క, సారమ్మ లను దర్శనం చేసుకున్నారు. మేడారంలో ప్రత్యేకంగా ప్రయాణికులు ఎవరి గమ్యస్థానం వారు వెళ్లే విధంగా ఆర్టీసీ వారు క్యూ లైన్స్ ఏర్పాటు చేశారు. క్యూలైన్లు అన్ని రూట్లో కలిపి తొమ్మిది కిలోమీటర్ల మేర మేడారంలో క్యూలోన్స్ కట్టడం జరిగింది. ఆర్టిసి ఎండి వై. నాగిరెడ్డి ఆదేశాల తో పాటు ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల సహకారంతో వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను తన క్రింది అధికారులకు, ఉద్యోగులకు జాతర ఏర్పాట్లపై శిక్షణనిస్తూ జాతర విజయవంతం చేయడానికి ఎనలేని కృషి చేశారు. ప్రయాణికుల కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ప్రయాణికులకు మినరల్ వాటర్ సదుపాయం (ఆరో వాటర్), సమాచార కేంద్రం, మెడికల్ క్యాంపులు పెట్టి వైద్య సదుపాయం ఏర్పాటు చేశారు. మూత్రశాలలు, మరుగుదొడ్ల ఏర్పాటు, వాలంటీర్లు ఉండడానికి ఫీడింగ్ రూమ్స్, ప్రయాణికులు వేచి ఉండడానికి వెయిటింగ్ ఏరియా (ప్రత్యేక టెంట్లు) ఏర్పాటు చేయగా, ప్రభుత్వ సహకారంతో జాతరకు వెళ్లే చిన్న పిల్లలు తప్పిపోకుండా ఉండటానికి వారి చేతికి ట్యాగ్స్ ఏర్పాటు చేయడం జరిగింది,